


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :123 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 7 జనవరి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 123 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 7 JANUARY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- ఈ నెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత



**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## దేశంలోకి హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

- కర్ణాటక, గుజరాత్‌లలో ముగ్గురికి వైరస్
- బాధితులంతా ఏడాదిలోపు చిన్నారులే
- ధ్రువీకరించిన ఐసీఎంఆర్
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**పెన్ పవర్ డెస్క్:**చైనాలో హెచ్ఎంపీవీ కలకలం సృష్టిస్తోన్న వేళ.. భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు కేసులు వెలుగు చూసినట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. గుజరాత్‌లో ఒక కేసు నమోదైంది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధరణ కాగా.. అహ్మదాబాద్‌లో రెండు నెలల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. “దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ

వివరాలు 2లో..

## షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు

- షేక్ హసీనాతో పాటు 12 మంది పేర్లను చేర్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆఫ్ బంగ్లాదేశ్
- కోర్టు ఎదుట హాజరు కావడానికి ఫిబ్రవరి 12 వరకు గడువు
- గత అక్టోబర్‌లో మొదటిసారి నోటీసులు జారీ చేసిన కోర్టు



**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్‌లో పలువురి అదృశ్యం, హత్యలకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌కు కోర్టు ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ) ఈరోజు మరో వారెంట్ జారీ చేసింది. ఇందులో

వివరాలు 2లో..

## పవన్ ‘సీజ్ ద షిప్’కు మోక్షం

- కాకినాడ తీరం నుంచి వెళ్లేందుకు స్టెల్లాకు అనుమతి ఇచ్చామన్న కలెక్టర్ షాన్ మోహన్
- 55 రోజులుగా కాకినాడ తీరంలోనే స్టెల్లా నౌక
- తనిఖీలో రేషన్ బియ్యం ఉండటంతో ‘సీజ్ ద షిప్’ అంటూ ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**కాకినాడ సముద్రతీరంలో గత 55 రోజు లుగా నిలిచిపోయిన స్టెల్లా ఎల్ నౌకకు ఎట్టకేలకు మోక్షం లభించింది. బియ్యం అక్రమ రవాణా నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ‘సీజ్ ద షిప్’ అంటూ నాడు ఆదేశించడం రాష్ట్ర వ్యాప్తంగా

వివరాలు 2లో..



## వైసీపీ నేత తురకా కిశోర్ కు 14 రోజుల రిమాండ్

- గతంలో టీడీపీ నేతలపై దాడి
- హైదరాబాదులో తురకా కిశోర్ అరెస్ట్
- కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, బొండా ఉమలపై మాచ ర్లలో దాడి చేసిన వైసీపీ నేత తురకా కిశోర్ ను పల్నాడు పోలీసులు హైదరాబా దులో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తురకా కిశోర్ ను పోలీసులు నేడు మాచర్ల కోర్టులో హాజరుపరిచారు.


వివరాలు 2లో..



## ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరి డేటా తీసుకోండి.. ట్రాక్ చేయండి.. కేంద్రం ఆదేశాలు

- హెచ్ఎంపీవీ కేసులు... అధికారులకు ఢిల్లీ మంత్రి కీలక ఆదేశాలు
- వైరస్ వ్యాప్తి చెందితే తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రులకు ఆదేశాలు
- కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరపాలని ఢిల్లీ ఆరోగ్య శాఖకు ఆదేశం
- వైరస్ విషయంలో ఆదేశాలు, సూచనల కోసం ఫోన్లో సంప్రదించవచ్చునని సూచన

వివరాలు 2లో..



## రఘురామ నివాసంలో కార్యకర్తలతో భేటీ అయిన నారా లోకేశ్




- ఉండి నియోజకవర్గంలో నారా లోకేశ్ పర్యటన
- రఘురామ నివాసంలో టీడీపీ కార్యకర్తలకు దిశానిర్దేశం
- కార్యకర్తలకు అత్యంత విలువనిచ్చే పార్టీ టీడీపీయేనని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసాన్ని మంత్రి లోకేశ్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలతో లోకేశ్ మాట్లాడుతూ... నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు, ఆర్భాటాలు వద్దని స్పష్టం చేశారు. అహంకారం , విచ్చలవిడితనం ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. “జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగింది. నెలకి రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో రాష్ట్రం నడుస్తుంది.

వివరాలు 2లో..

## మందు పాతర పేల్చిన మావోయిస్టులు... 9 మంది జవాన్లు మృతి

- చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ఘాతుకం
- జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేసిన మావోలు
- ప్రాణాలు కోల్పోయిన 10 మంది జవాన్లు



**పెన్ పవర్ డెస్క్:**గత కొన్ని నెలలుగా భద్రతాబలగాల చేతిలో ఎదురుదెబ్బలు తింటున్న మావోయిస్టులు ఈరోజు రెచ్చిపోయారు. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో ఘాతుకానికి పాల్పడ్డారు. సుకుమా జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు సంభవించిన సమయంలో వాహనంలో 15 మంది జవాన్లు ఉన్నారు.

## ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారు



- భారత్ లోనూ హెచ్ఎంపీవీ కేసుల కలకలం
- బెంగళూరులో ఇద్దరికి పాజిటివ్
- ఈ వైరస్ ను 2001లోనే గుర్తించారన్న కేంద్ర ఆరోగ్యమంత్రి
- అయినప్పటికీ అప్రమత్తంగానే ఉన్నామని వెల్లడి

వివరాలు 2లో..

## కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చిన ఏసీబీ

- ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న ఏసీబీ
- ఏసీబీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- న్యాయవాదిని అనుమతించకపోవడంతో ఈరోజు విచారణకు హాజరుకాని కేటీఆర్

వివరాలు 2లో..



## త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుంది




**పెన్ పవర్ డెస్క్:**చర్లపల్లి రైల్వే టర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించారు పీఎం మోడీ. సోమవారం ( జనవరి 6, 2025 ) ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ప్రధాని మోడీ. దేశంలో మెట్రో వెయ్యి కిలోమీటర్లు దాటిందని.. కోట్లాదిమంది

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భారత్ లో తగ్గిన పేదరికం...

భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది.దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు. నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో" భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 4-4.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది.కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022?24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022? 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004?05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011? 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022?24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది.ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011- 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళ్లు ఎదురైనా 2011-12 నుంచి చూసుకుంటే 2022- 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది.అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011?12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004?05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011?12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది.గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

# దేశంలోకి హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

- మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. దీనిపై ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కాగా.. బెంగళూరులో మూడు నెలల చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది.ఇదిలాఉంటే.. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన వైద్యులు హెచ్ఎంపీవీ (%ఎవీూఎ%) పాజిటివ్‌గా గుర్తించారు. అయితే, డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా తెలియజేసిందని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ వైద్యాధికారి భావిన్ సోలంకీ వెల్లడించారు. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచామన్నారు. హెచ్ఎంపీవీ బయటపడిన నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్ పాటిల్ వెల్లడించారు. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. చైనాలో కనిపించిన రకం ఇదీ ఒకటేనా..? కాదా..? తెలియాల్సి ఉంది.హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారినపడే అవకాశాలు ఎక్కువ.చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలతో

భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్‌ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తుచర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్‌ఎస్‌ఏ, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

# పవన్ 'సీజ్ ద షిప్'కు మోక్షం

- మొదటి పేజీ తరువాయి

హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే. నౌకలో అధికారులు గుర్తించిన రేషన్ బియ్యం అన్ లోడ్ చేసే ప్రక్రియ పూర్తి కావడంతో పాటు నౌక నిలిపినందుకు చెల్లించాల్సిన యాంకరేజ్ చార్జి, కార్గో నౌకలోకి ఎక్కించినందుకు కట్టాల్సిన ఎక్స్ పోర్టు రుసుము పోర్టు అథారిటీకి స్టెల్లా నౌక స్టీమర్ ఏజెంట్ చెల్లించి నోడ్యూస్ ధ్రువీకరణ పొందడంతో కస్టమ్స్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు. దీంతో స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరం వెళ్లడానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఈ విషయాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదివారం ధ్రువీకరించారు. స్టెల్లా నౌక పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిక్ దేశ వాణిజ్య కేంద్రం కొటోనా పోర్టుకు బయలుదేరేందుకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

# రఘురామ నివాసంలో కార్యకర్తలతో భేటీ అయిన నారా లోకేశ

- మొదటి పేజీ తరువాయి

ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచాం, దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం.ఇచ్చిన ప్రతి హామీ క్రమపద్ధతిలో అమలుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్ కు లేదు" అని స్పష్టం చేశారు.

### టీడీపీలోనే కార్యకర్తలకు పెద్దపీట

కార్యకర్తలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యత ఇతర ఏ పార్టీ ఇవ్వదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారా సాయం అందించేలా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. గత ఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం.

మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు క్షేత్ర స్థాయిలో పని చేసిన వారికే ప్రాధాన్యతనిస్తాం. గ్రామ స్థాయి కార్యకర్త పోలిట్ బ్యూరో స్థాయికి తీసుకెళ్లేలా ఒక ఆలోచన చేస్తున్నాం. అందరూ ఒప్పుకుంటే దానిపై నిర్ణయం తీసుకుంటాం.

రెండు పర్యాయాలు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఉన్న పదవి నుంచి వైదొలగి ఒక టర్మ్ ఖాళీగా అయినా ఉండాలి. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటే నేను , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వచ్చే విడత పదవి తీసుకోకుండా సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారు పోలిట్ బ్యూరో వరకూ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై పార్టీలో నిరంతరం చర్చ జరగాలి. అప్పుడే పార్టీ పది కాలాలపాటు వర్థిల్లుతుంది.

### శ్రీనివాసవర్మ గృహాన్ని సందర్శించిన లోకేశ్

రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ గృహాన్ని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర మూడు పార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్ గా ఎన్డీయే కి మద్దతు పలికాం. అందుకే రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం కూడా సహకరిస్తుంది. రాజమండ్రి సభలో ప్రధాని ఎన్ని సీట్లు గెలుస్తాం అని అడిగితే 22 ఎంపీ సీట్లు గెలుస్తాం అని చెప్పాను, 21 సీట్లు గెలిచాం.

నాటి సైకో పాలనలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు నాయకులు నలిగిపోయారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలి. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ ప్రధాని నాయకత్వాన్ని బలోపేతం చేయాలి" అని లోకేశ్ కోరారు. ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు) తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుంది

- మొదటి పేజీ తరువాయి

ప్రజలకు మెట్రో సేవలు అందిస్తోందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని.. దేశంలో కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని,త్వరలోనే భారత్ కు బుల్లెట్ రైలు సాకారం అవుతుందని అన్నారు ప్రధాని మోడీ.వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకెళు _న్నామని... నాలుగు విభాగాల్లో రైల్వేను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పన కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భారత రైల్వేకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని.. కోట్లాది మందిని వందే భారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని అన్నారు. 180 కిలోమీటర్ల వేగంతో వందే భారత్ స్లీపర్ కోచ్ ట్రయిల్ రన్ నడిచిందని అన్నారు మోడీ.

సోలార్ స్టేషన్ గా చర్లపల్లి టర్మినల్ ను అభివృద్ధి చేశారని.. ఔటర్ రింగ్ రోడ్డుకు ఇది సమీపంలో ఉందని అన్నారు మోడీ. తెలంగాణ ప్రగతిలో చర్లపల్లి రైల్వే టర్మినల్ అత్యంత కీలకంగా మారబోతోందని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు అవసరమని అన్నారు.

## ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరి డేటా తీసుకోండి..

# ట్రాక్ చేయండి..

పెన్ పవర్ డెస్క్:దేశంలోని రెండు రాష్ట్రాల్లో హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. బెంగళూరులో రెండు, గుజరాత్‌లో ఒకటి నమోదైంది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్ఎంపీవీ విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలకు ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆదేశాలు జారీ చేశారు.ఒకవేళ హెచ్ఎంపీవీ వ్యాప్తి చెందితే తీసుకోవాల్సిన చర్యలపై అన్ని ఆసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ మంత్రి భరద్వాజ్ సూచించారు. ఈ వైరస్ కట్టడికి సంబంధించిన అంశాలపై ఢిల్లీ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరపాలన్నారు. ఈ హెచ్ఎంపీవీ వైరస్‌కు సంబంధించి ఎలాంటి ఎలాంటి కొత్త విషయాలు తెలిసినా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఎలాంటి ఆదేశాలు, సూచనలు కావాలన్నా తనను వెంటనే ఫోన్లో సంప్రదించవచ్చన్నారు. ప్రతిరోజు మూడు ఆసుపత్రులను తనిఖీ చేసి సంబంధిత నివేదికలను తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు.

# షేక్ హసీనాపై మరోసారి వారెంట్ జారీ చేసిన బంగ్లాదేశ్ కోర్టు

- మొదటి పేజీ తరువాయి

షేక్ హసీనాతో పాటు మరో పన్నెండు మంది పేర్లను చేర్చింది. కోర్టు ఎదుట హాజరు కావడానికి వారికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు ఇచ్చింది.షేక్ హసీనా రక్షణ సలహాదారు, మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్దిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్‌సాన్ తదితరులు ఉన్నారు. షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి వచ్చిన తర్వాత ఆమెకు వారెంట్ జారీ కావడం ఇది రెండోసారి. గత ఏడాది అక్టోబర్‌లో మొదటిసారి నోటీసు జారీ అయింది.ఈసారి షేక్ హసీనాకు వారెంట్ జారీ చేసిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్... ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. మొదటిసారి నోటీసులు జారీ చేసినప్పుడు నవంబర్ 18న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఐటీసీ మరోసారి నోటీసులు జారీ చేసింది.

# ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారు

**పెన్ పవర్ డెస్క్:**ఇతర దేశాల్లో అలజడి సృష్టిస్తున్న హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్) భారత్ లోనూ ఉనికిని చాటుకోవడం పట్ల కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హెచ్ఎంపీవీ వైరస్ పై ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదని అన్నారు. ఇదేమీ కొత్త వైరస్ కాదని నిపుణులు చెబుతున్నారని వెల్లడించారు. 2001లోనే హెచ్ఎంపీవీ వైరస్‌ను గుర్తించారని వివరించారు. అయినప్పటికీ, ఈ వైరస్ పట్ల అప్రమత్తంగానే ఉన్నామని నడ్డా స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

ఈ హెచ్ఎంపీవీ వైరస్ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా పరిశీలిస్తోందని తెలిపారు. దేశంలో హెచ్ఎంపీవీ కేసులపై ఐసీఎంఆర్ సమీక్షిస్తోందని అన్నారు. చైనా సహా పొరుగు దేశాల్లో పరిస్థితిని గమనిస్తున్నామని నడ్డా చెప్పారు.

# వైసీపీ నేత తురకా కిశోర్ కు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

తురకా కిశోర్ కు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దాంతో పోలీసులు కిశోర్ ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు.

ఎన్నికల తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిన తురకా కిశోర్... బెంగళూరులోని తన సోదరుడు శ్రీకాంత్ వద్ద ఉంటున్నాడు. అయితే, హైదరాబాదులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వచ్చి పోలీసులకు పట్టుబడ్డాడు. కిశోర్ పై 7 హత్యాయత్నం కేసులు, మరో 7 ఇతర కేసులు ఉన్నాయి.

# కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చిన ఏసీబీ

**పెన్ పవర్ డెస్క్:**ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. గచ్చిబౌలి ఓరియన్ విల్లాలో కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు అందించారు. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సదరు దర్యాప్తు సంస్థ తన తాజా నోటీసుల్లో పేర్కొంది.కేటీఆర్ ఈరోజు ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యేందుకు వచ్చారు. ఆయన తన న్యాయవాదితో కలిసి విచారణకు హాజరు కావాలని భావించారు. అయితే ఏసీబీ అధికారులు ఆయనను లోనికి అనుమతించలేదు. ఒక్కరినే విచారిస్తామని, న్యాయవాదిని అనుమతించేది లేదని చెప్పారు. దీంతో కేటీఆర్ విచారణకు హాజరు కాకుండానే వెనక్కి వెళ్లారు. దీంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

## బెంగళూరులో హెచ్ఎంపీవీ కేసులు...

# ఐసీఎంఆర్ స్పందన

కరోనా మహమ్మారి దెబ్బకు హడలిపోయిన ప్రపంచ దేశాలను మరో వైరస్ కలవరపెడుతోంది. దాని పేరు హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్). చైనాలో ఈ వైరస్ తీవ్రస్థాయిలో ప్రబలుతోందంటూ ఇటీవల కథనాలు వచ్చాయి. తాజాగా, భారత్ లోనూ హెచ్ఎంపీవీ వైరస్ కలకలం రేగింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్టు తేలింది. ఈ నేపథ్యంలో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆసక్తికరంగా స్పందించింది. ప్రపంచ దేశాల్లోనే కాకుండా, భారత్ లోనూ ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని వెల్లడించింది. అయితే, ఇటువంటి శ్వాస సంబంధిత అనారోగ్యాలను ఎదుర్కొనేందుకు భారత్ అన్ని విధాలా సంసిద్ధంగా ఉందని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. హెచ్ఎంపీవీ సోకిన వారిలో ప్రధానంగా శ్వాస సంబంధిత సమస్యలు వస్తున్నట్టు ఇతర దేశాల్లో నమోదైన కేసుల ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. తమ వద్ద అందుబాటులో ఉన్న డేటా మేరకు భయాందోళనలు కలిగించే స్థాయిలో పరిస్థితులేమీ లేవని ఐసీఎంఆర్ వెల్లడించింది. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని వైపుల నుంచి పరిస్థితులను నిశితంగా గమనిస్తోందని తెలిపింది. తాము కూడా ఏడాది పొడవునా హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై ఓ కన్నేసి ఉంచుతామని పేర్కొంది.



# పుట్టగొడుగుల్లా బిర్యానీ హోటల్లు





## బిర్యానీ,దాబా హోటల్ కు అనుమతులు ఎక్కడ..? చికెన్ బిర్యాని హోటల్, రెస్టారెంట్ల పై అధికారుల నిఘా కరువు ఊరి కొకటి వెలుస్తున్న రెస్టారెంట్లు

**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 6**

రోజు రోజుకు నాన్ వెజ్ ప్రియుల సంఖ్య అధికమౌతుంది. చికెన్, మటన్ ముక్క లేనిదే చాలామందికి గొంతు లోకి ముద్ద దిగడం లేదు. కనీసం వాసనైనా చూడనిదే కొందరికి కడుపు నిండటం లేదు. ఒకప్పుడు ఆదివారం మాత్రమే నాన్ వెజ్ తెచ్చుకొని ఇంటిల్లిపాది తినేవారు. ఆదివారం తప్ప మరో రోజు నాన్ వెజ్ దొరికేది కాదు. కానీ రానురాను ప్రజల వ్యవహార శైలిలో మార్పు చోటు చేసుకుంది. చికెన్ మసాల, మటన్ మసాలా, ఫిష్ మసాలా లు రెడీమేడ్ గా మార్కెట్ లోకి అందుబాటులోకి వచ్చాయి. ప్రజల నుంచి నాన్ వెజ్ కు డిమాండ్ రావడంతో మండలంలో ఆదివారం పూట మాత్రమే లభించే చికెన్, మటన్ ప్రతిరోజు రెస్టారెంట్ల లో లభిస్తుంది. ఒకప్పుడు ప్రజలు ఎక్కువగా పొట్టేలు మాంసం వైపు ఎక్కువగా మొగ్గు చూపేవారు. అయితే ప్రతి ఏడాది మాంసం ధరలు పెరుగుతూ ఆకాశాన్నంటాయి. కానీ మార్కెట్లో కేజీ మటన్ నేడు 700 నుంచి 800 వరకు విక్రయిస్తున్నారు. నేడు మాంసం ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. కొని తినే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా రెస్టారెంట్ల వైపు తొంగి చూస్తూ, ప్రజలు హోటల్లో దొరికే చికెన్, మటన్ కోసం పరుగులు తీస్తున్నారు. గతంలో మండలంలో ఆదివారం, మంగళవారం, శుక్రవారం పూట మాత్రం బిర్యానీ లభించేదని కానీ నేడు పరిస్థితులు మారిపోయి ప్రతి రోజూ దొరుకుతుంది. అయితే నేడు మండలం లో పలు రహదారులు వెంబడి రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దమ్ బిర్యాని పేరుతో దగా చేస్తున్నారు. రంగు మారకుండా కల్తీ బయట పడకుండా ఉండేందుకు నెయ్యి కోటింగ్ తో ఉదయం తయారు చేసిన బిర్యానీ రాత్రి వరకు ప్రెస్ గా కనిపిస్తుందని బిర్యానీ ప్రియుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. రకరకాల పేర్లతో తయారు చేసే బిర్యానీ తినడానికి ఎక్కువ గా మొగ్గు చూపుతున్నారు.

**అనుమతులు ఉండాల్సింది ఇలా..:** రెస్టారెంట్ పెట్టాలంటే ముందుగా గ్రామ రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి. ఆహార భద్రత సర్టిఫికెట్, ఉద్యోగులు జీతభత్యాలు, లేబర్ సర్టిఫికెట్, లేబర్ ఇన్సూరెన్స్, జిఎస్టి నెంబర్, ప్రభుత్వానికి చెల్లించే పన్ను వివరాలు, రెస్టారెంట్లో పనిచేసే వారికి ఇన్సూరెన్స్, జీతం భత్యాలకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వానికి చెల్లించే పన్ను తో సహా రెస్టారెంట్ లో ఒక బోర్డు మీద ఏర్పాటు చేసి ఉండాలి. కానీ అలా అనుమతులతో ఉన్నవాటిలో ఎన్ని ఉన్నాయంటే ఒక్కటి కూడా లేవు !

**ప్రస్తుతం జరుగుతుంది ఇలా :** ఎలాంటి అనుమతులు ఉండవు, పనిచేసే వాళ్ళ స్థానికులు కాదు. ఎక్కడ ఎలాంటి నేమ్ బోర్డులు లేవు. ఆహారంలో క్వాలిటీ ఉండదు. ఇలా అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కనీసం నియమనిబంధనలు పాటించకుండా రోజులుగా ఫ్రిజ్లో నిల్వ ఉంచిన చికెన్ మటన్ ఆహార పదార్థాలను ఇస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానికంగా బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ రెస్టారెంట్ లో పేరుతో నిర్వహిస్తున్న రెస్టారెంట్ లో రాత్రిళ్ళు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిజానికి ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేయాలంటే పైన చెప్పిన తెలిపిన విధంగా అన్ని అనుమతులతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటిస్తూ నడపాలి. కానీ అవేవీ కూడా ఇక్కడ కనిపించడం లేదు.

# పెన్ పవర్ ప్రకాశం



# పంచాయితి వీధులు కబ్జా

## పట్టించుకోని అధికారులు, కుంచించుకుపోయిన వీధులు

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 6**

ఎక్కడైన పోలాలు కబ్జాచేస్తారు,స్థలాలు కబ్జా చేస్తారు కానీ యర్రగొండపాలెంలో ఏకంగా గ్రామ పంచాయితి వీధులను కబ్జాచేసేసి ఇంటి నిర్మాణాలను భవన యజమానులు ముందు వెనుక పెంచేసుకుంటున్నారు. భవన యజమానులు పంచాయితీ వీధులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతొ ప్రజల అవసరార్ధం ఆటోగాని,రిక్షాగాని వెళ్ళలేని పరిస్ధితి నెలకొంది.పట్టణంలోని భవన యజమానులకు రిజిస్ట్రుర్ లెక్కల ప్రకారం ఉన్న భూములకు అదనంగా దాదాపు 20 అడుగులకు పైన ఆక్రమించుకోవడంతొ ,విశాలంగా ఉండవలసిన వీధులన్ని ఇరుకుగా మారిపోయాయి.ఈ విషయంపై పట్టణ ప్రజలు అధికారుల నిర్లక్ష్య ధోరణిపై పెదవి విరుస్తు భవన యజమానులతొ లాలూచి పడి ఉంటారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే తీరుగా పట్టణంలో చర్యలు తీసుకోవాలి. ఇటివల కాలంలో ప్రభుత్వం పట్టణంలోని పలు వీధులలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టిన నేపధ్యంలో గ్రామ పంచాయితి వీధులను ఆక్రమించిన వారిపై కొరడ విదిలించి తొలగించడం చర్చాంశనీయంగా మారింది.ఇదే పద్దతిలో పట్టణంలోని వీధులను నిశ్శబ్ధంగా ఆక్రమించుకు తమ తమ భూముల హద్దులను దాటిన వారిపై చర్యలు తీసుకుని యర్రగోండపాలెం పట్టణం లోని వీధులను విశాలంగా ఉండేలా కృషి చేయాలని పట్టణ ప్రజలు కొరుతున్నారు. మన ఊరు..మన యర్రగొండపాలెం అభివృద్ధి కోసం జిల్లా అధికారులు,గ్రామపంచాయితి అధికారులు, ప్రత్యేక కార్యచరణ చేపట్టి కబ్జాకు గురైన పట్టణంలొని వీధులలో ప్రత్యేక డ్రృవ్ చేపట్టాలని కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సందు మనదే,గొందిమనదే అన్నట్లుగా ఇష్టారాజ్యంగా గ్రామ పంచాయితి వీధులు ఆక్రమణలకు గురికాకతప్పదు.

# రహదారి విషయంలో ఇరువురి మధ్య ఘర్షణ



## ఐదు మందికి తీవ్ర గాయాలు

**బేస్తవారిపేట,పెన్ పవర్ జనవరి 6:**

రహదారి విషయంలో రోడ్డుకు అడ్డంగా ద్విచక్ర వాహనాలు ఆపుతున్నారని కారణంగా ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన సోమవారం ఉదయం బేస్తవారిపేట జగన్నాయకులు వీధి లో జరిగింది. వివరాల్లోనికి జగన్నాయకులు వీధిలో నివాసం ఉండే దూదేకుల ఎర్ర మౌలాలి దూదేకులు ఖలీల్ ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఖలీల్ మరియు వారి తమ్ముడు సద్దాం హుస్సేన్ లు బీరు సీసాలతో,కత్తులతో ఎర్ర మౌలాలి కుటుంబ సభ్యులపై దాడి చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ దాడిలో ఎర్ర మౌలాలికి తలపై బలమైన గాయాలయ్యాయి. ఈ దాడిలో బాదులమ్మకు తలకు గాయాలు కాగా, మౌలాబీకి చేతికి బలమైన గాయాలైనట్లు తెలిపారు. ఘర్షణ సమయంలో ఖలీల్ కు తలకు బలమైన గాయాలు కాగా సద్దాం హుస్సేన్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయాలైన ఐదుగురు చికిత్సల నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన వైద్య చికిత్సల కొరకు ఎర్ర మౌలాలిని మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘర్షణలపై బేస్తవారిపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# కేంద్ర ప్రభుత్వ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎం.పి మాగుంట

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

ఢిల్లీలోని పార్లమెంట్ భవనం కమిటీ హాల్ లో సోమవారం ఏర్పాటైన గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ ఒంగోలు ఎం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొని పలు సూచనలు చేశారు. గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులతోపాటు నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్ బి సిసి), హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హెచ్ యు డి సి ఓ) ప్రతినిధులు హాజరయ్యారు.



# 6వ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్ధులకు దేహదారుఢ్య పరీక్షలు

## – ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు సోమవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించారు. ఆరవ రోజు 600 మంది అభ్యర్థులకు గాను 319 మంది హాజరయ్యి పాల్గొనగా, వీరిలో 233 మంది తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారు. ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ముందు సర్టిఫికెట్ పరిశీలన, ఎత్తు – ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్మెంట్లు చేయబడతాయని, తర్వాత బయోమెట్రిక్ వెరిఫికేషన్ జరుగుతుందని వివరించారు. దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు,100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక ఆర్ఎఫ్ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెప్పారు. ప్రతి ఈవెంట్ సీసీకెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణలో జరుగుతుందని వివరించారు. దేహదారుఢ్య పరీక్షలకు అభ్యర్తులు వెరిఫికేషన కోసం ఒరిజిన ల్ ధ్రువపత్రాలు తీసుకోని రావాలన్నారు. అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకం

*25% రిజర్వేషన్లు పెంచాలి. జై జనం పార్టీ*



**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 6**

ఎస్సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని జై జనం పార్టీ అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ తెలిపారు. ఒంగోలులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం సమర్పించి విలేకరులతో మాట్లాడారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి అప్పటి జనాభా ప్రకారం 15% రిజర్వేషన్లు మాత్రమే అమలు జరుపుతున్నారని అన్నారు. ఎస్సీ జనాభా అధికంగా పెరిగినందున రిజర్వేషన్లను 25 శాతం పెంచి అమలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషన్ కు వివరించడం జరిగిందని అన్నారు. ఏక సభ్య కమిషన్ను కలిసిన వారిలో కనమాల జయ కుమార్, చప్పిడి రాంబాబు, ధారా నవీన్ తదితరులు ఉన్నారు.

## విద్యుద్ఘాతంకు గురై

# యువకుని గాయాలు

### అసలు ఉద్యోగి బదులు

### విద్యుత్ స్తంభం పై పనిచేస్తూ...



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 6**

గిద్దలూరు మండలం కోమ్మునూరు గ్రామంలో గ్రామ సచివాలయ జె .ఎల్. మ్ కు బదులు గా అంబవరం గ్రామానికి చెందిన దేవరాజ్అనే యువకుడు విద్యుత్ ఎల్సీ తీసుకోకుండా విద్యుత్ స్తంభాలపై కరెంటు బల్బులు మారుస్తుండగా కరెంట్ విద్యుద్ఘాతం గురై గాయాల పాలయ్యాడు క్షతగాత్రుడు దేవరాజ్ ను ఆటోలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు బలమైన గాయాలు తగలటం తో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. ప్రస్తుతం ఇక్కడపనిచేసే జె ఎల్ ఎం సరిగా విధులకు హాజరు కాకుండా దేవరాజ్ ను తనకు బదులుగా నియమించుకున్నట్లు తెలుస్తుంది.

## వైద్య ఆరోగ్య రంగం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు సూచనా....




**సిటీ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ టి. వెంకటేశ్వర్లు ని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు అలాగే సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాముని సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి ప్రకాశం జిల్లాలను వైద్య ఆరోగ్యరంగములో ప్రథమ స్థానములో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సకాలములో వైద్య సేవలు అందించుటకు ప్రిన్సిపాల్ అలాగే సూపెర్డెంట్ సహాయ సహకారములు ఎళ్లవేళ్లల అందించాలని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే

# తక్షణమేవర్గీకరణ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర ఏక సభ్య కమిషన్ కు ఎంఎస్ పీఎస్ వినతి పత్రం

**రిపోర్టర్ ఒంగోలు సిటీ, పెన్ పవర్ జనవరి 06**

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ డాక్టర్ రాజీవ్ రంజన్ మిశ్రాకి, సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో స్పందన హాలులో జరిగే కమిషన్ ఎదుట,రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర కమిషన్ ను కలవడం జరిగింది. తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాలలో మాలలకు, మాదిగలకు ఎటువంటి వివాహ పొత్తులు లేవని, అదేవిధంగా వారి సమూహం మా సమూహాలు వేరుగా ఉంటాయని, ఐక్యతగా ఉన్నామని చెప్పే మాటలన్నీ అబద్దాలని కొమ్ము సుజన్ మాదిగ తేల్చి చెప్పారు. ప్రకాశం జిల్లాలో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారని, నిష్పక్షపాతంగా సర్వే ద్వారా గుర్తించి 30 ఏళ్లుగా వర్గీకరణ కొరకు పోరాటం చేస్తున్న, మాదిగలకు న్యాయం జరిగేలాచర్యలు చేపట్టాలనీ కోరారు. దీంతోపాటుగా ప్రతి జిల్లాలో మాదిగ సంక్షేమ భవనాలు నిర్మించాలని, కోరుతూ వినతి



పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్ ,తేళ్ళ జయరాజ్,డొక్కా శ్రీనివాసరావు, కొలకలూరి బాలాజీ, నరేష్,మంద సుధాకర్,పాటిబండ్ల రాజశేఖర్, బండారు సురేష్, ఏసొబు, శేఖర్ , కుక్కమళ్ల ఐజాక్, కాకర్లమూడి ఏలియాజర్,విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలను కట్టడి చేయటంలో విఫలమైన కూటమి ప్రభుత్వం

*– ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బి.ఆర్ గౌస్*



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర ధరలను అదుపు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బి.ఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలను పెంచబోమని, అవసరమైతే నిత్యావసర సరుకుల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ధరలు తగ్గిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పిందని, నేడు వ్యాపారులంతా కూటమిగా ఏర్పడి ధరలు పెంచుకుంటూ పోతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉందని, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ వేళల్లో నిత్యవసర ధరల పెరుగుదలతో మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకపోగా, రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయని, ఈ ధరల పెరుగుదలతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారని, ఇకనైనా ప్రభుత్వం మేలుకొని కనీసం పండుగ వేళలోనైనా నిత్యవసర సరుకుల మరియు కూరగాయల ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో తేవాలని గౌస్ అన్నారు.

# పొదిలిలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**పొదిలి, పెన్ పవర్ జనవరి 6**

సంక్రాంతి పండుగ సందర్భంగా పొదిలి లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సోమవారం నాడు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి అందరికీ ఎంతో అవసరం అన్నారు క్రీడాకారులు రాగ ద్వేషాలకు అతీతంగా క్రీడల్లో పాల్గొని సోదర భావంతో మెలగాలని సూచించారు గెలుపు ఓటముల సమానంగా స్వీకరించాలని అనిల్ కోరారు ఈ సందర్భంగా నిర్వాహకులు ముల్లా మన్సూర్, ముల్లా బాజీ తదితరులు మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన మొదటి జట్టుకు 30 వేల 116 రూపాయల ప్రైజ్ మనీని అనిల్ కుమార్ అందిస్తున్నారని, అలాగే రెండవ ప్రైజ్ అయిన 20, 116 రూపాయలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ అందిస్తున్నారని, అదేవిధంగా మూడవ ప్రైస్ మనీ 10, 116 రూపాయల ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి అందించనున్నారని తెలిపారు పొదిలిలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను



నిర్వహించేందుకు తమకు సహాయ సహకారాలు అందించిన అనిల్ కుమార్, గునుపూడి భాస్కర్, ఓబుల్ రెడ్డి లను, అలాగే క్రికెట్ పోటీల నిర్వహణ కోసం సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు మన్సూర్, బాజీ తదితరులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొదిలి ఆర్టీసీ డిఎంగా శంకర రావు

**పొదిలి, పెన్ పవర్ జనవరి 6**

పొదిలి ఆర్ టి సి డిపో మేనేజర్ గా శంకరరావు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన సోమవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఇక్కడ డిపో మేనేజర్ గా పనిచేసిన జె సుందర రావు డిసెంబర్ 31 తేదీ నాటికి ఉద్యోగ విరమణ చేశారు ఆయన స్థానంలో డిపో మేనేజర్ గా శంకరరావు ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు నెల్లూరు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో పనిచేస్తూ శంకరరావు ప్రస్తుతం పొదిలి ఆర్ టిసి డిపో మేనేజర్ గా బదిలీపై వచ్చారు పొదిలి ఆర్టీసీ డిఎం గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శంకరరావును ఏ ఎం టి ధనలక్ష్మి, ఎడిసిలు ముల్లా షరీఫ్, సాంబయ్య, ఎంకే భాషా, శేషయ్య, ఆచారి తో పాటు కార్యాలయ సిబ్బంది, వివిధ యూనియన్లకు చెందిన నాయకులు తదితరులు కలసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.



# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 6**

యుటిఎఫ్ కార్యాలయం లో గిద్దలూరు ఏరియా ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ అండ్ క్లీనర్ వర్కర్స్ యూనియన్ సమావేశం టి పిచ్చి రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సుమావేశంలో టి పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేలమంది కార్మికులు బస్ డ్రైవర్లుగా, క్లీనర్లుగా, స్విపర్లుగా, వాచ్మెన్లు ,అటెండర్లు ఇతర పనులు చేసే కార్మికులు ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంపై వేలమంది కార్మికులు జీవిస్తున్నారని వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు బీమా పెన్షన్ ఈఎస్ఐ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నాగభూషణం, అబ్దుల్ రహీం, సిహెచ్ బాబు, సిహెచ్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల పట్ల సామాజిక వివక్ష నేరం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి అమ్మన్న రాజా

## జిల్లా కైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

కారాగారంలోని ఖైదీలకు సామాజిక వివక్ష ఆధారంగా పనులు కేటాయించకూడదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. అమ్మన్న రాజా అన్నారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా జిల్లా జైలును న్యాయమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కారాగారంలో ఉన్న ప్రతి ఖైదీతో వ్యక్తిగతంగా మాట్లాడి అక్కడ ఖైదీలకు అందుతున్న సదుపాయాలు, వారి యొక్క భోజనం ఏర్పాట్లను పరిశీలించారు.తదనంతరం న్యాయమూర్తి అక్కడ ఏ విధంగా ఖైదీలకు పనులు కేటాయిస్తున్నారో తెలుసుకొని తగిన సూచనలు ఇచ్చారు. కుల ప్రాతిపదికన ఏవైనా పనులు ఖైదీలకు అప్పగించడం జరుగుతుందేమోనని పరిశీలించారు. రాజ్యాంగం ప్రకారం సమాజంలో అందరూ సమానమేనని సమాన అవకాశాలు కలిగి ఉండాలని ఖైదీలలో సామాజిక వివక్ష ఆధారంగా పని కేటాయించటం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె. శ్యాంబాబు, జిల్లా జైలు సూపరింటెండెంట్ పి. వరుణ రెడ్డి , రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న, జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఉపాధి కల్పనా శాఖ అధికారులు, సోషల్ వెల్ఫేర్ అధికారులు పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాచర్ల లో అనర్హులుగా ఉన్న వికలాంగులుగా ఉన్న పెన్షన్ దారుల నిగ్గు తేల్చేనా??



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 6**

రాచర్ల మండలంలో సామాజిక పెన్షన్ లలో వేలకు వేలు బ్రోకర్ల చెల్లించి నకిలీ వికలాంగులుగా నమోదు చేయించుకొని పెంషన్లు పొందుతున్న వారినిగ్గుతేల్చగలరా?? యని ప్రజలు నిట్టూర్పు విడుస్తున్నారు రాచర్ల మండలంలో సోమవారం నుండి వికలాంగుల అర్హత, అనర్హత పై అధికారుల బృందం సభ్యులు తనికీలు ప్రారంభించారు. ఈమండలంలో గతంలో బ్రోకర్లకు వేలకు వేలు సమర్పించుకొని ఒంగోలులో డాక్టర్లను మేనేజ్ చేసుకొని అంగవైకల్యం లేకున్నా అంగవైకల్యం ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రాలను పొంది తద్వారా వికలాంగుల పింఛన్ పొడుతున్నారన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి, ఇందులో పక్షవాతం,లేకున్నా పక్షావాతం వున్నట్లుగా ,చెవుడు లేకున్నా చేదు వున్నట్లుగా నమోదు చేయించుకొని పింఛన్ పొడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ అనరత పింఛన్ల వలన ప్రభుత్వం పై పెనుభారం ఆడుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పింఛన్ల రాష్ట్రవ్యాప్తంగా తనికీలను చేపట్టింది ఇందులోభాగంగా సోమవారం రాచర్ల మండలం తనికీలు ప్రారంభించారు. ఈ పింఛన్లు రాచర్ల మండలంలో అధికంగా ఉన్నాయని తెలుస్తుంది . విచారణ చేస్తున్న అధికారుల బృందం అనరులుగా గుర్తించి తొలగిచగలరా యని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అంగవైకల్యం లేకుండా పింఛన్లు పొందుతున్న వారికి గతంలో డబ్బు దండుకున్న వ్యక్తులు అంగవైకల్యం ఉన్నట్లుగా నటించమని శిక్షణ ఇచ్చినట్లు తెలుస్తోంది . ఈ ఎంక్వయిరీ పై ఎంపిడిఓ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో విచారించారని నివేదికను ఉన్నతాధికారులకు పంపుతారని తెలిపారు.

# కొమరోలు మండలం ఓటర్ల ముసాయిదా తుది జాబితా ప్రకటన

**అన్ని గ్రామ సచివాలయాల్లో ఓటరు జాబితా ప్రకటన.**

**కొమరోలు మండలంలో పురుష ఓటర్లు *16,738* మంది మహిళా ఓటర్లు *16678* మంది ,మొత్తం ఓటర్లు *33416* మంది.**

**కొత్తగా ఓటర్లుగా నమోదైన పురుషులు *254* మంది ,మహిళలు *163* మంది.**

**వివరాలు వెల్లడించిన కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి.**

**కొమరోలు పెన్ పవర్ జనవరి 6**



కొమరోలు మండలానికి సంబంధించిన ఓటర్ల ముసాయిదా తుది జాబితాను సోమవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రకటించామని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు .కొమరోలు మండలంలో 41 పోలీస్ స్టేషన్లు ఉండగా వాటి పరిధిలో తాజా జాబితా ప్రకారం మొత్తం 33,416 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో పురుషులు 16,738 మంది కాగా స్త్రీలు 16,678 మంది ఉన్నారన్నారు. కొమరోలు మండలంలో థర్డ్ జెండర్ ఓటర్లు లేరని ఆమె తెలిపారు. కాగా ఈ ఏడాది కొత్తగా నమోదైన ఓటర్లు 417 మంది ఉన్నారన్నారు. వారిలో తాటిచెర్ల పరిధిలోని రెండు పోలింగ్ స్టేషన్లో పరిధిలో పురుషులు 8 మంది, స్త్రీలు 14 మంది ,దద్దవాడ పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుషులు 21 మంది స్త్రీలు 7మంది, అక్కపల్లె పోలింగ్ స్టేషన్ పరిధిలో 9మంది పురుషులు, 7మంది స్త్రీలు కొత్తగా ఓటు హక్కు పొందారని ఆమె చెప్పారు .నల్లగుంట్ల కు చెందిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుషులు 19 మంది ,స్త్రీలు5 మంది, రాజుపాలెం కు సంబంధించిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 14 మంది పురుషులు, 9 మంది మహిళలు ఓటు హక్కు పొందారున్నారు. ద్వారకచర్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో7మంది పురుషులు, నలుగురు స్త్రీలు, చింతలపల్లె కు చెందిన 3పోలింగ్ స్టేషన్ల పరిధిలో 15 మంది పురుషులు ,7 మంది స్త్రీలకు కొత్తగా ఓటుకు కల్పించామన్నారు. పుల్లారెడ్డి పల్లె కు చెందిన ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు ,ఎడమ కళ్ళు చెందిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 14 మంది పురుషులు ,14 మంది స్త్రీలు, ముక్తాపురం కు చెందిన ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో నలుగురు పురుషులకు , నలుగురు స్త్రీలకు ఓటు హక్కు లభించిందని అన్నారు. బాదినేని పల్లె పోలింగ్ స్టేషన్ పరిధిలో 9మంది పురుషులు, నలుగురు స్త్రీలకు, కొమరోలు కు చెందిన 9 పోలింగ్ స్టేషన్ పరిధిలో 59 మంది పురుషులు, 44 మంది స్త్రీలకు ఓటుకు కల్పించామన్నారు .రెడ్డి చర్ల కు చెందిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 9 మంది పురుషులకు ,ఐదు మంది స్త్రీలకు, బ్రాహ్మణపల్లె కు చెందిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 14 మంది పురుషులకు, 9 మంది స్త్రీలకు, పోసు పల్లె కు చెందిన రెండు పోలింగ్ చేసిన పరిధిలో 14 మంది పురుషులకు, ఇద్దరు మహిళలకు ఓటుకు కల్పించామన్నారు. మధవపల్లె పోలింగ్ స్టేషన్ పరిధిలో ఒక పురుషునికి ,ఇద్దరు మహిళలకు ,పాముదుపల్లె పోలింగ్ స్టేషన్ పరిధిలో ఒక పురుషునికి, ఇద్దరు మహిళలకు, బెడుసుపల్లి పోలింగ్ స్టేషన్ పరిధిలో నలుగురు పురుషులకు, 6 మంది స్త్రీలకు, సూరవారిపల్లె పోలింగ్ స్టేషన్ పరిధిలో ఏడు మంది పురుషులకు, ఐదు మంది స్త్రీలకు కొత్తగా ఓటు హక్కు వచ్చిందన్నారు .ఇక అల్లినగరం కు చెందిన రెండు పోలింగ్ స్టేషన్ల పరిధిలో 15 మంది పురుషులకు ,9 మంది స్త్రీలకు ఓటుకు కల్పించామన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లతో కలిపి మండలంలో మొత్తం 16,738 మంది పురుషులు, 16,678 మంది మహిళలు మొత్తం 33 416 మంది ఓటర్లు ఉన్నట్లుగా ఆమె తెలిపారు ఆ మేరకు ఓటర్ల ముసాయిదా తుది జాబితాను సోమవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో విడుదల చేసి ముసాయిదా పత్రాలను ప్రజల సౌకర్యార్థం నోటీసు బోర్డులలో అతికించామని ఆమె తెలిపారు.





# శ్రీశ్రీశ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆదాయం 1,27,622

**పెన్ పవర్ పామూరు జనవరి 06**

మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఈవో గిరిరాజు నరసింహ బాబు మాట్లాడుతూ 05 -01 -2025 ఆదాయం టికెట్లు అమ్మకం వలన 34,900 లడ్డు ప్రసాదం అమ్మకాల ఆదాయం 18,610 శాశ్విత అన్నదాన పథకం కు విరాళాలు 18,480. పంచామృత అభిషేకమునకు విరాళము 5516. ప్రకాశం జిల్లా పొదిలి విశ్వనాథపురం వాస్తవ్యులు యడవల్లి రమేష్ బాబు ధర్మపత్ని విజయలక్ష్మి , కుమార్తెలు వైశాలి , లిఖీత ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ కు విరాళాలు 50,116 అందజేయడం జరిగినది. విధానాలుఆలయ మొత్తం ఆదాయం 1,27,622 రూపాయలుగా తెలియజేశారు.

## దూండీ రాకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పందిటి హరీష్



**పెన్ పవర్ పామూరు జనవరి 06**

విజయవాడలో దూండీ రాకేష్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసినా ఫోర్ మెన్ కమిటీ మెంబర్ , కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు, పందిటి హరీష్. అనంతరం పందిటి హరీష్ దూండీ రాకేష్ ను దుశ్యాలువా ఘనంగా సత్కరించి పూల బొకే ను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు,దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర రెడ్డిని సన్మానించిన దేశం నాయకులు



పొదిలి, పెన్ పవర్ జనవరి 6

కొనకనమిట్ల మండలంలోని చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షులుగా సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి పేరు ఖరారు అయింది ఈ సందర్భాన్ని పునస్కరించుకొని సోమవారం నాడు పొదిలిలో వెంకటేశ్వర రెడ్డిని మండల దేశం నాయకులు, రోళ్ళా శ్రీను, వెలుగోలు వెంకటేశ్వర్లు శాలువా, పూలదండతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని పాల్గొన్న ఓగురి కుటుంబ సభ్యులు





**పెన్ పవర్ పామూరు జనవరి 06**

పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం ఓగురి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ధర్మపత్ని బుజ్జమ్మ శ్రీనివాసులు లేట్ , రమణమ్మ , నరసింహారావు , వరలక్ష్మి సంధ్య , మనోజ్, మహేష్, అల్లుడు మాధవ, లక్ష్మీ, ప్రసాద్, రమాదేవి ఏడుకొండలు, తులసి అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు సోమవారం శాశ్వత అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు బుజ్జమ్మ, నరసింహారావు, లకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కంబాల రోశయ్య, ఓగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, పోశం నరసింహారావు అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# అర్ధవీడు మండలంలో పింఛన్ల తనిఖీలు



**అర్ధవీడు, పెన్ పవర్, డిశంబర్ 6**

ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన పింఛన్లు తనిఖీల్లో భాగంగా నేడు అర్ధవీడు మండలంలో అధికారులు పెన్షన్లు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అర్ధవీడు మండలం లో మొత్తం 17 పింఛన్లు ఉండగా ఒకరు మృతిగా 16 పింఛన్లు తనిఖీ చేశారు. అర్ధవీడు మండలం బోల్లుపల్లి సచివాలయ పరిధిలోని అచ్చంపేట గ్రామంలో హెల్త్ పెన్షన్లు సామాజిక తనిఖీ లో భాగంగా ఆగోళ్ళ కాశయ్య గారికి స్పెషల్ మెడికల్ టిం వాళ్ళు తనిఖీ నిర్వహించారు. ఇందులో డాక్టర్ సీతరామిరెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ లక్ష్మి దివ్య , ఎంపీడీవో నరసయ్య మరియు వెల్ఫేర్ అసిస్టెంట్, ఎఎన్ ఎంలు పాల్గొన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో పింఛన్లు పొందుతున్న వారిని వారికి సర్టిఫికెట్లు ఇప్పించిన వారిని మంజూరు చేసిన డాక్టర్ల పై కచ్చితంగా చర్యలు ప్రభుత్వం తీసుకోనుంది.

# అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 6**

మండల పరిధిలోని అయినముక్కల గ్రామంలోని ఎస్సీ పాలెం లో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడైన మట్టుపల్లి వెంకటేశ్వర్లు, (వెంకీ) తండ్రి మట్టుపల్లి గాలయ్య(65) అనారోగ్యంతో మృతి చెందటంతో సమాచారం అందుకున్న సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి మృతుడు మట్టుపల్లి గాలయ్య పార్థివ దేహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వెంకటేశ్వర్లు, కాశి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 6**

కొనకనమిట్ల మండలంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది.ఓ మహిళను కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషాదకర ఘటన కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి.. ఎదురాళ్లపాడు గ్రామానికి చెందిన నాగం గంగమ్మ (42) పొలం పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరి రోడ్డు పక్కన వెళ్తున్న మహిళను మార్కాపురం నుండి కనిగిరి వెళ్తున్న కారు ప్రమాద శాత్తు అదుపు తప్పి మహిళను ఢీ కొట్టడంతో గంగమ్మ అనే మహిళ అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మహిళను ఢీ కొట్టిన కారు వేగంగా పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని తెలియచేశారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాజ్ కుమార్ తెలియచేసారు.



# కాకినాడలో జరుగు యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలకు పెద్ద ఎత్తున తరలివెళ్లిన ఉపాధ్యాయులు






**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 06:**

కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలలో పాల్గొనేందుకు గుడ్లూరు మండలం నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు సోమవారం తరలి వెళ్లారు. రాష్ట్ర లోని 13 జిల్లాల నుండి సుమారు 20వేల మంది ఉపాధ్యాయులు మరియు వివిధ రాష్ట్రాల నుండి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొనడం జరిగినదని సంఘ ప్రధాన కార్యదర్శి మక్కెన రమేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన పతాకజాత మరియు పతాకావిష్కరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభ సభ, సాహిత్య సదస్సు, విద్యా సదస్సు మరియు మహిళా చైతన్య సదస్సులలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. రెండవ రోజు ఐదువేల మంది ఉపాధ్యాయులతో జరిగిన మహా ర్యాలీ కార్యక్రమంలో గుడ్లూరు మండలం కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందన్నారు. తదుపరి రెండు రోజులలో జరగనున్న వివిధ చర్చలు మరియు తీర్మానాల్లో మండల శాఖ నుండి ముగ్గురు ప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని సంఘ ప్రధాన కార్యదర్శి మక్కెన రమేష్ బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# మార్కాపురం చెరువుల ఆక్రమలను తొలగించిన సబ్ కలెక్టర్ వెంకట్ త్రినాథ్



**మార్కాపురం పెన్ పవర్ జనవరి 6**

మార్కాపురం మండలం లోని రాయవరం లో 62 ఎకరాలు ఉంటే దానిలో సుమారు 20 ఎకరాలు ఆక్రమణకు గురైంది. స్థానిక గ్రామ వైసిపి నేతలు గత కొన్నేళ్లుగా ఆక్రమించుకొని ఇటుకల బట్టీల వ్యాపారం చేసుకుంటూ కోట్లు గడించారు. చెరువు ఆక్రమణపై ఇటీవల రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పది రోజుల కిందట రెవెన్యూ అధికారులు చెరువులోని ఆక్రమణలు తొలగించాలంటూ నోటీసులు అందజేసిన తొలగించకపోవడంతో వారితో మాట్లాడడానికి వచ్చిన సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి పై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు చేసుకునేది చేసుకోండి మేము చేయాల్సింది చేస్తామంటూ వైసిపి నేతలు రెవెన్యూ అధికారులను బెదిరించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్ కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగి జెసిబిలతో ఆక్రమణలు తొలగించి ఇటుకులను టిప్పర్ల ద్వారా మార్కెట్ యార్డ్ కు తరలించాలని తాసిల్దార్ చిరంజీవికి ఆదేశించారు. ఈ క్రమంలో ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ మూడు రోజులు ఆపాలంటూ మాజీ ఎమ్మెల్యే వైసిపి ఇన్చార్జి అన్న రాంబాబు సబ్ కలెక్టర్ కు ఫోన్లో మాట్లాడిన ఆయన ససే మీరా అనడంతో సబ్ కలెక్టర్ వచ్చేవరకు అక్కడే ఉంటానని ఇటుకల బట్టీల వద్ద స్థానిక వైసీపీ నేతలతో కలిసి బైఠాయించి. అధికారులతో మాట్లాడి కాళీ చేయడానికి మూడు రోజులు టైం ఇవ్వాలని కోరారు.



# అగ్ని ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

పర్చూరులో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో దాసరి వెంకటేశ్వర్లు కుమార్తెలు నాగమణి, మాధవీ లత , మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. చికిత్స పొందుతున్న వెంకటేశ్వర సతీమణి లక్ష్మీరాజ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం**

పర్చూరులో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు 25,000 ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే తరపున ఆర్థిక సహాయాన్ని పర్చూరు తహశీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ సుధా రాణి అందించారు.

# ఈనెల 7, 8 ,10వ తేదీలలో విద్యుత్ ట్యారిఫ్లపై ప్రజాభిప్రాయ సేకరణ



**మార్కాపురం పెన్ పవర్ జనవరి 6**

మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మార్కాపురం డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఈనెల 7, 8 మరియు 10వ తేదీ లలో 2025-26 సంవత్సరానికి గాను విద్యుత్ టారిఫ్లపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మార్కాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి.వి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 7, 8 మరియు 10వ తేదీలలో విజయవాడ మరియు కర్నూలు సెంటర్ల నుండి భౌతికంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మరియు సాయంత్రం 2:00 గంటల నుండి 4:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కాపూర్ డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు విద్యుత్ టారిఫ్ లపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనదలచిన వారు మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# పంట నమోదు చేయించుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్**





**పెద్ద దోర్నాల పెన్ ఫోర్ జనవరి 6**

మండలం లోని హాసనాబాద్ గ్రామం లో రబీ 2024 కాలం లో ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ లో గ్రామ వ్యవసాయ సహాయకులకు పలు సూచనలు చేశారు పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేయాలనీ, రైతు వికేవైసి తప్పనిసరిగా చేపించాలని, పంటల భీమా పథకం గురించి రైతులకు విధిగా రైతులకు తెలియజేయాలనీ, ఎన్ పి ఎస్ ఎస్ అప్ ప్రతి రైతుకు ఇన్స్టాల్ చేపించి అప్ మీద రైతులకు అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ చైతన్య కుమార్, వి ఏ ఏ లు శివానాయక్, పార్వతి పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారులు తనిఖీలు

## నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 06**

మండలంలోని అన్ని ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాల షాపులలో వ్యవసాయశాఖ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు మండల వ్యవసాయ అదికారి గుడ్లూరు బి.రవికుమార్ సమక్షంలో జరుగగా, వ్యవసాయ కమీషనరేట్ గుంటూరు నుండి వచ్చిన ఏడీఏ గోపాల్ మరియు ఏవో శివరాకృష్ణ తదితరులు పాల్గొని, తనికీలు నిర్వహించారు. డిస్ప్లే బోర్డులు , స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్ అప్ డేట్ గా లేనివారికి తాకీదులు ఇచ్చారు. అధిక ధరలకు విక్రయించిన, విక్రయ బిల్లులు రైతులకు ఇవ్వకపోయినా చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ నిబంధనలకు అనుసరించి నడుచుకోని వారికి వ్యాపార లైసెన్సులు రద్దు చేయబడునని వ్యవసాయ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ జనవరి 6**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం నెల్లూరు లోని మంత్రి కార్యాలయంలో కలిశారు. కొండబిట్రగుంట, ఇతర దేవస్థానాల్లో చేపట్టవలసిన పలు కార్యక్రమాలను ఆయన మంత్రికి వివరించారు. కావలి నియోజకవర్గం లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవలసిందిగా మంత్రిని కోరారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## పెన్‌పవర్ క్యాలెండర్‌ను
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ జనవరి 6**

కావలి పట్టణం లోని స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం" పెన్ పవర్" దినపత్రిక 2025 క్యాలెండర్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెన్ పవర్ రీడర్స్కు మరియు చూసే వీక్షకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ముఖ్యంగా పెన్ పవర్ యాజమాన్యం వారి సిబ్బంది నిరంతరం కూడా ప్రజలతో మమేకం అవుతూ ప్రజల అవసరాలు వారి సమస్యల్ని ఎప్పటికప్పుడు వెలుగెత్తి చాటుతూ అతి తక్కువ కాలంలో ప్రజల మన్ననలు పొందిన సంస్థ పెయిన్ పవర్ సంస్థ అని అన్నారు. ఈ సంస్థ యొక్క ఆలోచనలు ముందుకు పోవడానికి వారు అందరూ కూడా భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి వెళ్లాలని నిరంతరం ప్రజల్ని చైతన్యం చేయడంతో పాటు ప్రజల సమస్యల్ని రాజకీయ నాయకుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో వారధి లాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి శ్రీకాంత్, కావలి విద్యుత్ శాఖ రూరల్ ఏఈ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి, పెన్ పవర్ కావలి రిపోర్టర్ పి పెంచాల నరసింహం,సూర్య పత్రిక రిపోర్టర్ గర్రె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## సంప్రదాయ వస్తువులతో
# భోగిమంటలు వేద్దాం
## పర్యావరణాన్ని కాపాడుదాం
## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**బ్యూరో పెన్ పవర్ నెల్లూరు జనవరి 6**

ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, బ్లాక్ బోర్డు మిత్రమండలి ప్రతినిధులు రూపొందించిన ప్రచార కరపత్రాలను సోమవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వశుభాల కోసం భోగి మంటలు వేయడం మన సంప్రదాయం అన్నారు. తాటి ఆకుతో పాటు పిడకలు, చాటలు, గంపలు, చీపుర్లు, మంచాలు లాంటి పాత వస్తువులనే భోగి మంటల్లో వేయాలి అని టైర్లు, ట్యూబులతో పాటు ప్లాస్టిక్ తో చేసిన చీపుర్లు, చాటలు, గంపలు, రబ్బరు, చర్మంతో చేసిన చెప్పులు, టెర్లిన్ సిల్క్ వస్త్రాలు భోగి మంటల్లో వేస్తే గాలి, నీరు, నేల ప్రమాదభరిత కాలుష్యంలో చిక్కుకుంటాయి ఆ కాలుష్యం కారణంగా టీబీ, చర్మ వ్యాధులు, నేత్ర సంబంధిత సమస్యలతో పాటు ప్రాణాంతక కేన్సర్ సోకే ప్రమాదం ఉందన్నారు. చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆ కాలుష్యం అత్యంత ప్రమాదకం అని పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో శాఖవరపు వేణుగోపాల్, డాక్టర్ కె.శ్యాం ప్రసాద్ శశాంక్, నరసాపురం ప్రసాద్, కోలా రవీంద్రబాబు, గోరంట్ల శేషయ్య, షేక్ మహమ్మద్ గౌస్, కె.రామరాఘవయ్య, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ సెమిస్టర్ ఫలితాల్లో
# మధర్ థెరిస్సా విద్యార్థుల ప్రభంజనం



**పలమనేరు జనవరి 06,(పెన్ పవర్)**

ఎస్వీ.యూనివర్సిటి ద్వితీయ సంవత్సరం జనవరి 5వ తేదిన విడుదలైన ద్వితీయ సెమిస్టర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు బి.సి.ఎ నందు చందన 9.48, పూజిత 9.4, హంసిక 9.21,దివ్యశ్రీ 9.13,మోషిత 9.13, ఉషారాణి 9.03, బి.బి.ఎ నందు దేవిశ్రీ 9.39, డింపుల్ 9.19,సంతోష్ కుమార్ 9.04, బీకాం నందు నాగవేణి 8.9,ఉష 8. 86 తనుజ 8. 75 మరియు బిఎస్సి నందు షేక్ అఫిఫా 8.71, గౌతమి 8.56 జి.ఎస్.జి.పి.ఎ సాధించి కళాశాల స్థాయిలో టాపర్ గా నిలిచారు. బీకాం, బిఎస్సి, బి.సి.ఏ, బీబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ నందు 270 డిస్టింక్షన్లు,140 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ మదుసూధనరావు తెలిపారు. ఈవిజయానికి కారకులైన విద్యార్థినీ, విద్యార్థులను మరియు అధ్యాపకులను కరస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్ మరియు అడ్వైజరు రాజేంద్రరెడ్డి అభినందించారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి, పద్మావతి
# కళాశాలల విద్యార్థుల ప్రతిభ

**పలమనేరు జనవరి 06,(పెన్ పవర్)**

2024 జూలైలో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం సెకండ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో శ్రీవాణి, పద్మావతి కళాశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి రెడ్డి సోమవారం తెలిపారు. ఈ ఫలితాలలో బి.సి.ఎ.గ్రూపు నందు హేమావతి 86శాతం, లక్ష్మి 84,బిఎస్సి కంప్యూటర్ సైన్స్ నందు లోహితా 86,బీకాం కంప్యూటర్స్ నందు నాగమణి 93,గిరిజ 92,రజియ 90,బి.ఓసి హార్టికల్చర్ నందు స్టెఫీ 94, హేమలత 92 శాతం సాధించాలరని ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ ఫలితాలలో మొత్తం 65 డిస్టింక్షన్లు,54 ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అత్యధిక శాతం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి.శ్రీవాణి మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.







# వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి
## మా ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల అభినందలు తెలిపేందుకు వచ్చారు

**బ్యూరో పెన్ పవర్ నెల్లూరు జనవరి 6**

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి, ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత ఎన్. రంగస్వామి సోమవారం అబ్దుల్ అజీజ్ నివాసానికి విచ్చేసి ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి అజీజ్ నివాసంలో అల్పాహారం సేవించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, తను వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రి కి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని అజీజ్ తెలిపారు. అందరం కలిసి అల్పాహారం సేవించామని, చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అబ్దుల్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ ద్వారా ఎస్సీ కులాలు పూర్తిగా నష్టపోతాయి

- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు

బిల్లా చిన్నయ్య కమిషన్ కు నివేదిక



**సిటీ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

వర్గీకరణ ద్వారా ఎస్సీ కులాలు పూర్తిగా నష్టపోతాయని అన్నారు. రాజకీయాలబ్ది కోసం అన్నదమ్ములుగా కలిసి ఉన్న ఎస్సీ కులాలలో చిచ్చు పెట్టి వర్గీకరణ అనే అంశాన్ని తీసుకువచ్చిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చిన్నయ్య పేర్కొన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణ అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిస్రా కు బిల్లా చెన్నయ్య తన బృందంతో కలిసి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ దళితులను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, అంతేకాకుండా ఆర్టికల్ 341 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వానికి గాని సుప్రీంకోర్టుకు కానీ కులాలను విడగొట్టే హక్కు సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం నేషనల్ ఎస్సీ కమిషన్ ద్వారా పూర్తి డేటా సేకరించి వర్గీకరణ చేయలే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఆ హక్కు లేదని తెలియజేశారు. ఈ వర్గీకరణకు తాము పూర్తి వ్యతిరేకమని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశానం అభివృద్ధి కోసం రూ. 1,00,116 విరాళం

**కందుకూరు పెన్ పవర్, జనవరి 6**

కందుకూరు పొట్టి శ్రీరాములు బజారులో ఉన్న ఇస్కాల జ్యువెలరీ యజమాని ఇస్కాల ప్రతాప్ తన తల్లి కీర్తిశేషులు ఇస్కాల సుశీలమ్మ జ్ఞాపకార్థం పోతురాజు మిట్ట వద్ద ఉన్న స్మశానం అభివృద్ధి కొరకు రూ. 1,00,116లు విరాళంగా అందజేశారు. గతంలో ఇస్కాల ప్రతాప్ అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఇస్కాల సుబ్రహ్మణ్యం, ఇస్కాల మురలీకృష్ణ, ఇస్కాల శ్రీను, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్ కుమార్, బొగ్గవరపు సత్యనారాయణ, కాకుమాని ప్రవీణ్ కుమార్, గుర్రం అల్లూరయ్య, పేటిఎటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ మీట్లో శ్రీ గాయత్రి

# డిగ్రీ విద్యార్థుల ప్రతిభ













**కందుకూరు పెన్ పవర్, జనవరి 6**

కందుకూరు రెవిన్యూ డివిజన్ లో 6వ తేదీ కందుకూరు టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సౌజన్యంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కోకో విభాగమునందు కందుకూరు డివిజన్లో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల అమ్మాయిలు విన్నెర్స్ గా నిలిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో విన్నర్ రన్నర్ ల గా నిలిచిన మా విద్యార్థులు కాపురి వసంత కుమార్, బీకాం ఫైనల్ ఇయర్ రన్నర్ గా కార్తీక్, షాట్ పుట్ విభాగము నందు విన్నెర్స్ గా నిలిచినటువంటి మా విద్యార్థి కాపూరి వసంత కుమార్ మహిళల షాట్ పుట్ విభాగమునందు విన్నెర్స్ గా నిలిచినటువంటి మా ఫస్ట్ బీసీఏ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్) విద్యార్థిని ఓసిపల్లి నీలిమ. విన్నర్స్ గా నిలిచిన మా విద్యార్థినీ, విద్యార్థులను నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బంగారు పతకము, ప్రశంసా పత్రము, కప్పు బహుకరించారు. అద్భుత విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్. రామకృష్ణారావు , డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాస రావు అభినందించారు.

## సరైన నాయకత్వంతోనే

# పటిష్టమైన సంఘ నిర్మాణం సాధ్యం








**కందుకూరు పెన్ పవర్, జనవరి 6**

సరైన నాయకత్వంతోనే పటిష్టమైన సంఘ నిర్మాణం సాధ్యమవుతుందని కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి అన్నారు. ఎస్టియు, కడప ఎస్ టి యు మధ్యంత్ర కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందుకూరు నందు ఎస్టియు జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ టి యు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి ముగ్గురు వ్యక్తులు వీణావిజయరామరాజు ,చెన్నుపాటి లక్ష్మయ్య ,సింగరాజు రామకృష్ణ పేర్లను గుర్తించుకోవాలని, సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండాలంటే సరైన నాయకత్వం ఉండాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, 12వ పిఆర్సి కమిటీ వేయాలని , అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం చాలా హడావుడిగా యాపుల భారాన్ని పెంచుతుందే గాని తగ్గించే ఏర్పాటు చేయటం లేదని, ఉపాధ్యాయులను బోధన కే పరిమితం చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఖచ్చితమైన విషయాలను పరిగణలకు తీసుకొని అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా జరపాలని,ప్రస్తుతం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న జి రాజ మనోహర్ గురించి మాట్లాడుతూ సంఘం కోసం నిరంతరం శాయశక్తుల ప్రయత్నం చేసిన వ్యక్తిని, ఆయన సేవలు ఎప్పుడు ఉండాలని మాట్లాడటం జరిగినది. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా వచ్చిన తిరుపతి జిల్లా అధ్యక్షుడు కే రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా ఉన్న రాజ మనోహర్ గారు ఉద్యోగ విరమణ చేయటం వలన ఆ పదవిని కె నరసింహ ని ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఆర్థిక ఆదర్శంగా పి సుమన్ ను , నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యదర్శిగా వెంకటసుబ్బైన ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూర్ జోన్ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్ పి కిష్టయ్య కే కృష్ణ, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆర్థిక కమిటీ సభ్యులు ఏడుకొండలు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఉపాధ్యాయ వాణి కన్వీనర్ మాల్యాద్రి, జిల్లా నాయకులు ఎస్ స్రవంతి, ఎస్.కె.అబిబుల్లా, సిహెచ్ వి రమణ మూర్తి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన ,ఆర్థిక కార్యదర్శులు కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## నేడు వెంగమాంబ లో పోలీసులకు ఉచిత వైద్య శిబిరం




**కందుకూరు పెన్ పవర్, జనవరి 6**

ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో పోలీసులు వారి కుటుంబ సభ్యులకు స్థానిక వెంగమాంబ కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్టర్ రమేష్ హాస్పటల్ యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో శ్వాస కోశ వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ జహంగీర్ సుల్తాన్, ఎముకలు కేరళ వైద్యం నిపుణులు డాక్టర్ వెంకట రవీంద్ర రెడ్డి పాల్గొంటారని తెలిపారు. బిపి, షుగర్, ఈసీజీ, బిఎండి, పిఎఫ్టి మొదలైన వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం





**కావలి పెన్ పవర్ జనవరి 6**

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రత్నమ్మ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో విశ్వశాంతి ఉన్నత పాఠశాల కావలి నందు %శ్రీఖ్ణుఇ (శ్రీబిశిరిలిదీబిజి ఖలిబిదీరీ ౪తిలీ ఐబీనీలిజిలిజీరీనిరిచీ% జాతీయ, ఆర్థిక ఉపకార వేతనం, కోరుకు, ఇటీవల నిర్వహించిన నమూన పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8 వతరగతి విద్యార్థులు గెలుపొందిన సందర్భంగా సోమవారం ముఖ్యఅతిధి %।ఖజు% ,ట్రెజరర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, వివిధ స్వచ్ఛందసంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష, విశ్రాంత ప్రాధనోపాధ్యాయులు అజిత్ బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు, రఘునాధరావు మరియు హ్యాపీ సేవాసంస్థ సయ్యద్ ఘని బాష,, షేక్. జమీర్ ఆధ్వర్యంలో పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులు వెంగశరణ్య, వింజమూరు, హిమబిందు, వింజమూరు, కైలాష్ నాథ్ జలదంకి, వారికి మెమెంటోలు ,ప్రశంసా పత్రములు, రైటింగ్ ప్యాడ్ లు, పంపిణి చేసి ప్రోత్సాహించడం జరిగింది. 30 మందికి, హర్షధ్వనులమధ్య ప్రోత్సహక బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు ప్రసంగిస్తు, విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు, వ్యయాప్రయాసాలతో ఇటువంటి పోటీ పరీక్షలు, విద్యార్థులకు నిర్వహించి నందువలన వారిలో దాగిఉన్న పోటీ తత్వం, ఏకాగ్రత, సమయస్ఫూర్తి,, ఆలోచన శక్తీ,అభివృద్ధి చెంది ఉత్తమర్యాంక్ లు సాధించుటకు దోహదపడుతుంది అని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంద్వారా,త్వరలో జరుగబోవు %శ్రీఖ్ణుఇ%, పరీక్షలలో ముఖ్యంగ ఆర్థికంగా వెనుకబడిన విధార్ధిని, విద్యార్థులు, ఆసక్తి కనుపరిచి మంచి ర్యాంకులు సాధించి, జాతీయ ఉపకార వేతనం పొందాలని, ఉజ్వల భవిష్యత్ కు, ఉపయోగపడుతుంది అని సూచనలు, సలహాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో %ఔ%. బాలిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతు, నిర్మాణ పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తి కావాలి : మాజీ మంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 06:**

సంక్రాంతి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా రోడ్లపై గుంతలు.. పెద్ద పెద్ద గోతులు ఉండటానికి వీల్లేదు అన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆదేశాల్లో భాగంగా, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 10 లక్షల వ్యయంతో జరుగుతున్న రోడ్ల నిర్మాణ, మరమ్మతు పనులను సోమవారం మాజీ మంత్రి పుల్లారావు స్వయంగా పరిశీలించారు. కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనుల పురోగతి గురించి తెలుసుకున్న ఆయన ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి నాటికి పనులన్ని పూర్తి కావాలని సూచించారు. అవసరమైతే ఎక్కువమంది పనివారిని పెట్టి, నిర్దేశిత సమయానికి పనులు మొత్తం పూర్తి అయ్యేలా చూడాలని ఆయన గుత్తేదారులు, అధికారుల్ని ఆదేశించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా గుత్తేదారులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని పుల్లారావు సూచించారు. రోడ్ల మరమ్మతులు, నిర్మాణ పనుల పరిశీలనలో భాగంగా మాజీమంత్రి పురుషోత్తమపట్నం, పండరిపురం ప్రాంతాల్లోని 29, 35, 36 వార్డుల్లో జరుగుతున్న రోడ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డిఈ రహీం, నాయకులు తోట రాజా రమేష్, టీడీపీ కరిమూల్లా, పఠాన్ సమథ్ ఖాన్, మద్దుమలా రవి, కాన్సిలర్లు , పార్టీ నాయకులు తదితరులున్నారు.

## ఇస్తిమాకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### -జిల్లా ఎస్పీ దామోదర్ వెల్లడి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 06**

నిజాముద్దీన్ తబ్లీగ్ ఇస్తిమా ఈ నెల 9,10,11 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ప్రదేశంలోని అక్కడి భద్రత, బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఇస్తిమా ఏర్పాట్లపై నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇస్తిమా జరిగే చుట్టూ పరిసరాలు, ప్రవేశ మార్గములు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి, భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రాంతాల నుంచి ఇస్తిమాకు ముస్లింలు భారీగా తరలి రానున్న నేపథ్యంలో ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా రూట్ల వెంట వచ్చే వాహనాలను ఎక్కడికక్కడే పార్కింగ్ చేసుకునే విధంగా సూచిక బోర్డులు, లైటింగ్, బారికేట్లు ఏర్పాట్లు చేసుకోవాలని, వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి ఇస్తిమా కార్యక్రమానికి సుమారు లక్ష మంది ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవటం, కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఇస్తిమా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యధిక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు, తదితరులు ఉన్నారు.జ



## బైండ్ల కులాన్ని ప్రభుత్వం గుర్తించాలి

### వ్యవస్థాపక అధ్యక్షులు పాపారావు



**పెన్ పవర్, జనవరి 6, అద్దంకి**

రాష్ట్రంలో ఉన్న బైండ్ల కులస్తులను ప్రభుత్వం గుర్తించి ఎస్సీ వర్గీకరణలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి పాపారావు అన్నారు. సోమవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టరేట్ లో షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ని ఆంధ్రప్రదేశ్ బైండ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి పాపారావు బైండ్ల కలసి, బైండ్ల కులస్తులు ఎదుర్కొంటున్న బైండ్ల కుల ధ్రువీకరణ పత్రాల సమస్యను, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బైండ్ల కులస్తులు ఎదుర్కొంటున్న అసమానత్వాన్ని, అలాగే రిజర్వేషన్ కొరకు ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఎస్సీ వర్గీకరణ జరిగితేనే షెడ్యూల్ కులాలలోని మాల,మాదిగ కులస్తులే కాకుండా మిగతా 57 కులాల వారికి న్యాయం జరుగుతుందని పాపారావు అన్నారు. ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్లపాడు సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్పీ స్వామి, రాష్ట్ర ట్రెజరర్ వి గురవయ్య ,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వై కేశవులు, రాష్ట్ర సలహాదారులు జానపాటి లక్ష్మీనారాయణ తదితరులు వున్నారు.

## రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఎంవిఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**పలమనేరు జనవరి 05,(పెన్ పవర్)**

గంగవరం మండలం లోని ఎమ్.వి.ఆర్.డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎస్వీ యూనివర్శిటి సోమవారం విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,పలమనేరు టౌన్ టాపర్స్ గా నిలిచినట్లు కరెస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి తెలిపారు.బీకాం నందు పూజిత 9.15, అమృషా 9.15, నజీరా 9.10, బి.సి.ఎ నందు హిమబిందు 9.16, లయ 9.00,బీబీఏ నందు హారతి 9.16, హరిక్రిష్ణ 9.00,బీఎస్సీ నందు శైలజ 9.00, మేనక 9.00 జి.పి.ఏలు సాధించారు.ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ అభినందించారు.

## దేవుని రాజ్యసవార్తను ప్రకటించాలి

### చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి యేసయ్య



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 6**

మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదేశములని కాకుండా దేవుని ఉపదేశములు బోధిస్తూ దేవుని రాజ్యసవార్తను ప్రకటించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి యేసయ్య అన్నారు. సోమవారం పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్ర కోట గ్రామంలో సువార్తికుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ నాయకులు తంగిరాల యాకోబు అధ్యక్షత వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య మాట్లాడుతూ దేవుని రాజ్య సువార్తను ప్రకటించటంతో పాటు సువార్తికుల సంక్షేమం కూడా ప్రధానమని , యూనియన్ బలోపేతానికి కృషి చేద్దామన్నారు . నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు బరిగెల దేవయ్య మాట్లాడుతూ సహోదరులు ఐక్యత కలిగి ఉండుట మేలని, దైవ కార్యాన్ని ఐక్యమత్యంతో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శనం యోహాను , మాకం అబ్రహం , చేదురి పాల్,ఎలకపాటి ఇమ్మానియేల్, శాంతి వర్ధన్, గౌతమ్ చిన్న ఎల్లయ్య, సింగా ఆవులయ్య , సింగా వెంకటేశ్వర్లు, సింగా ఏసులు ,మాన్ల వెంకటేశ్వర్లు యోహాను. తంగిరాల.సురేషు, పూర్ణకంటి. యాకోబు, సాత్విక్, కిన్నెర దేవదానం, పూర్ణకంటి జాషువా, పులుగుజ్జు. ప్రభు దాసు, పోలయ్య, బాలయేసు, పలువురు సువార్తికులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలు పొందిన టిడిపి నాయకులు

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**బ్యూరో పెన్ పవర్ నెల్లూరు జనవరి 6**

సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్, ముత్తుకూరు మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈపూరు మురళీధర్ రెడ్డి, సోమవారం రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారికి అభినందనలు తెలియజేశారు.

## చీరాల సెయింట్ ఆన్స్‌లో విజయవంతంగా ముగిసిన నెట్ వర్కఎసెసియల్స్ అండ్ సిములేషన్స్ పై వర్క్ షాపు



చీరాల, జనవరి 06, పెన్ పవర్ : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, సైబర్ సెక్యూరిటీ విభాగ విద్యార్థులకు నెట్ వర్క్ ఎసెన్సియల్స్ అండ్ సిములే షన్స్ పై, వర్క్ షాప్ నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరీ వన మా రామకృష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలిపారు. సైబర్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో, నెట్ వర్క్ ఎసెన్షియల్స్ అండ్ సిములేషన్స్ పై, ఒక రోజు వర్క్ షాప్ ని ర్వహించినట్లు, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె.జగదీశ్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు విజయవాడ పి.వి.పి. సిద్దార్ధ ఇంజినీరింగ్ కాలేజ్ సైబర్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ హెచ్. ఒ.డి., ప్రొఫెసర్ డాక్టర్ రావూరి డానియేల్ విచ్చేసినట్లు, సైబర్ సెక్యూరిటివిభాగాధిపతి డాక్టర్ యం.రమేష్ తెలిపారు. డాక్టర్ రావూరి డానియేల్ మాట్లాడు తూ, ఆధునిక సాంకేతిక రంగం లో, నెట్ వర్కింగ్ అత్యంత ప్రా ధాన్యత వహిస్తుందని, నెట్ వర్కింగ్ వలన ప్రపంచం మొత్తం ఒక గ్లోబల్ విలేజ్ గా మారి పోయిందన్నారు.ఈ వర్క్ షాప్ లో నెట్ వర్క్ కు సంబంధించి న స్విచ్ లు, రూటర్లు, ఎక్సెస్ పాయింట్లు గూర్చి, వివరంగా తెలిపి, విద్యార్థులకు నెట్ వ ర్కింగ్ పై, అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటి లో నెట్ వర్క్ కమ్యూనికేషన్ ప్రా ముఖ్యతను, ప్రయోగ పూర్వ కంగా విద్యార్థులకు వివరించా రు. ఈ వర్క్ షాప్ లో నెట్ వ ర్క్ సిములేషన్స్ పై విద్యార్థు లు ప్రయోగాలను నిర్వహించా రు. నెట్ వర్క్ సెక్యూరిటీ కి, నే డు ఎంతో ప్రాధాన్యత ఉందని, సైబర్ సెక్యూరిటీ రంగంలో శిక్ష ణ పొందిన అత్యధిక వేతనాల తో పాటు, చాలా డిమాండు ఉందని తెలిపారు. వర్క్ షాప్ కు, సైబర్ సెక్యూరిటీ విభాగ అధ్యాపకులు, బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న వి ద్యార్థినీ, విద్యార్థులు హాజర య్యారు.

## పీఎం సూర్యఘర్ తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు

# విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం

- పీఎం సూర్యఘర్ కు కేరాఫ్ అడ్రెస్ గా కుప్పం
- పైలట్ ప్రాజెక్ట్ గా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం
- త్వరలోనే కొండపి నియోజకవర్గంలో మరో సోలార్ గ్రామం
- పేదలకు లబ్ధి జరిగే సూర్యఘర్ పథకాన్నీ వెనక్కి పంపిన జగన్ సర్కార్
- విద్యుత్ ఛార్జీలు తగ్గించే అవకాశం ఉన్నా,ప్రజల రక్తం తాగిన వైసీపీ



**పెన్ పవర్, జనవరి 6 అద్దంకి**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రెస్‌గా నిలువనుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం పూర్తి స్థాయి సోలరైజేషన్ కు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ విషయంపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పందిస్తూ కుప్పంలో 53,314 వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు అయన వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంను పైలట్ ప్రాజెక్టు ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని మంత్రి చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చని అయన తెలిపారు.. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతీ ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో వైసిపి పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తుచేశారు. ఒక వైపు విద్యుత్ చార్జీల పెంచుతూ ప్రజల రక్తం తాగారని మంత్రి విమర్శించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబు నాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు విద్యుత్ బిల్లుల భారాన్ని పీఎం సూర్యఘర్ పథకం వినియోగించుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ముందుగా సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి ఎస్సీ నియోజకవర్గం లోని తూర్పు నాయుడు పాళాన్ని సోలార్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయబోతున్నామని వెల్లడించారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలోని మరో రిజర్వ్ నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో ఉన్న ఎస్టీ గ్రామాలకు, తండాలకు, రిజర్వ్ జోన్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సౌరవిద్యుత్ ను పరిచయం చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు రాబోయే ఐదేళ్లలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్లను అమర్చుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ పథకాల ద్వారా అన్ని వర్గాల వినియోగదారులకు అదనపు రాబడే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# విద్యార్థుల సంఖ్య పెంచండి

## పాఠశాల అభివృద్ధి నేను చూసుకుంటా

### మాజీ మంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 06:**

చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పే విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కంటే మిన్నగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థిని తమ సొంత బిడ్డలానే చూడాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన పురుషోత్తం పట్నంలోని మున్సిపల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులు మాజీమంత్రిని కోరారు. వారి విజ్ఞప్తిని తప్పకుండా పరిశీలిస్తానని చెప్పిన ఆయన, అక్కడ విద్యార్థులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. 5 గురు టీచర్స్ ఉంటే కనీసం 100 మంది విద్యార్థులు ఉండాలని, కానీ ఇక్కడ తక్కువగా ఉన్నారని, దీనిపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారని పుల్లారావు ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాలకు అవసరమైన పనులు చేయించాలని ఉపాధ్యాయులుగా మీరు అడగడం మంచిదేనని, అది మీ బాధ్యతని, అదే సమయంలో విద్యార్థుల పెంపుపై కూడా మీరు దృష్టి పెట్టాలని మాజీ మంత్రి హితవు పలికారు. పిల్లల సంఖ్యను పెంచడం మీ బాధ్యత అయితే, పాఠశాలను అభివృద్ధి చేయడం నా పని అని ఈ సందర్భంగా పుల్లారావు తేల్చిచెప్పారు. మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ఆయన, పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగడానికి వీల్లేదని, వంటవారు రుచిశుచి విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని మాజీమంత్రి సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులు ఉండాలని మాజీ మంత్రి ఉపాధ్యాయులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకోసం ప్రవేశపెట్టిన నూతన పథకాలు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగం పటిష్టత కోసం చేపట్టిన సంస్కరణల గురించి తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందని మాజీ మంత్రి స్పష్టంచేశారు.



# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విన్నర్స్‌గా నిలిచిన

# చీరాల సెయింట్ ఆన్స్ విద్యార్థుల క్రికెట్ జట్లు

### విద్య, ఉద్యోగ రంగాలలోనే కాదు, క్రీడారంగంలోనూ మాకు మేమే సాటి

### అని నిరూపిస్తున్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

**చీరాల, జనవరి 06,పెన్ పవర్**

ప్రతి ఏడాది నూటికి నూరు శాతం అడ్మిషన్లు సాధిం చటం, అత్యుత్తమ కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగాలుసాధించ టం, అత్యుత్తమ విద్యాఫలితా లు సాధించడమే కాకుండా, వె యిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఇతర క్రీడారంగాలలోనూ జాతీ య, అంతర్జాతీయ స్థాయి పో టీలలో రాణిస్తూ,విద్యాఫలితా లలో జాతీయస్థాయిలో,అత్యు త్తమ కళాశాలలో ఒకటిగా గు ర్తింపు పొందిన, చీరాల సెయిం ట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు, చీరాల కీర్తిప్రతిష్టలను, దేశవ్యా ప్తంగా మార్మోగిస్తున్నారు. వరు స విజయాల పరంపరలో భా గంగా, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థుల క్రికెట్ జట్టు, జిల్లా స్థాయి పోటీలలో, విన్నర్స్‌గా గెలుపొందినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కళాశాల కర స్పాండెంట్ యస్. లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలిపారు. గుంటూరు చౌడవరం లోని, కల్లం హరనాధ రెడ్డి ఇంజనీరిం గ్ కాలేజిలో, ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఈనాడు క్రికెట్ పోటీలలో పాల్గొన్న బి.టెక్ ఇంజినీరింగ్ కాలేజి జట్టు, డిగ్రీ కాలేజి జట్లతో పోటీపడి, జయకేతనం ఎగురవేసింది. చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజి విద్యార్థుల క్రికెట్ జట్టు, కె.బి. ఆర్ డిగ్రీ కాలేజి జట్టు పై, ఫైనల్స్ లో గెలిచి, విన్నర్స్ గా నిలిచినట్లు, కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలి పారు. అదే పోటీలలో సెయిం ట్ ఆన్స్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థుల క్రికెట్ జట్టు ఫైనల్స్ లో, ఎ.యన్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల జట్టు పై గెలిచి, విన్న ర్స్ గా నిలచినట్లు, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపా రు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్. వి. రమణమూర్తి, వివిధ విభా గాధిపతులు, విద్యార్థినీ,విద్యా ర్థులు పాల్గొని, విజేతలుగా ని లిచిన క్రికెట్ జట్లకు అభినంద నలు తెలియజేశారు. త్వరలో కళాశాలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో, గెలుపొందా లని ఆకాంక్షించారు.



## కార్పొరేట్ స్థాయి వైద్యం పొంద లేని బాధితులకు, ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది

### చీరాల శాసనసభ్యు లుమద్దులూరి మాలకొండయ్య





**చీరాల, జనవరి 06,పెన్ పవర్**

అనారోగ్యంతో బాధప డుతూ, కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితుల కు, ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుం దని, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవ ర్గానికి సంబంధించి, మొత్తం రూ. 20,89,377/- ల, విలువై న 16 చెక్కులను, బాధితులకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ య్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్ర భుత్వం ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా,కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్య శాలల్లో, చికిత్స పొందిన బాధి తులకు, వారు చెల్లించిన నగ దు రసీదులతో, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసు కుంటే, విచారించిన అనంత రం క్షతగాత్రులకు, ముఖ్యమం త్రి సహాయ నిధిని, కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిర క్షించడంతో పాటు, మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆ లోచనా విధానంతో, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ఆయన సేవ లు రాష్ట్రానికి ఎంతో ఉపయో గపడుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి అందిం చిన, ముఖ్యమంత్రి చంద్రబా బుకు, చీరాల ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్యకు, బాధి తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్...

**విశాఖపట్నం, జనవరి 6, పెన్ పవర్:** మూడు పార్టీల ముఖ్యనేతలు. మరోసారి ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారు. ఆరు నెలల కింద ఎన్నికలప్పుడు విజయవాడలో రోడ్ షో చేసిన ఆ నేతలు..ఇప్పుడు మళ్లీ సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్‌లో అకట్టుకోబోతున్నారు. ఆ అద్భుత సన్నివేశం కోసం మూడు పార్టీల నేతల క్యాడర్ వెయిట్ చేస్తున్నారు. మరోసారి ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదిక మీద కనిపించబోతున్నారు. ఒకే ఫ్రేమ్‌లో వాళ్ల అభిమానుల్లో, పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపబోతున్నారు. ఇంతకీ ఆ ముగ్గురు ఎవరంటే ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం సమ్‌థింగ్ స్పెషలే. ముఖ్యంగా ఏపీ ఎన్నికల సమయంలో పవన్, మోదీ డిస్కషన్.. వీడియోస్, ఫొటోస్ ఎంతగా వైరల్‌గా మారాయో తెలియంది కాదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిసి రోడ్ షో చేసిన ఈ ముగ్గురు నేతలు..ఇప్పుడు మరోసారి ఒకే డయాస్ మీద అట్రాక్ట్ చేయబోతున్నారు.ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారైంది. షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన కోసం వస్తున్న ప్రధాని మోదీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌తో కలసి రోడ్‌షో చేయబోతున్నారు. అందుకే ఏపీ ఎలక్షన్స్‌కు ముందు ఈ ముగ్గురు లీడర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పబ్లిక్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో కూటమి బంపర్ విక్టరీ సాధించింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ఏపీకి వచ్చిన ప్రధాని..ఆ తర్వాత ఈ ఏడాదిలో మొదటిసారి విశాఖకు రానున్నారు. భారీ విజయం దక్కించుకున్న కూటమి నేతలు చేయబోయే ర్యాలీపై ఇప్పుడు క్యాడర్‌లో ఎంతో ఆసక్తి ఏర్పడింది. అందుకు తగ్గట్టుగానే జనవరి 8న నిర్వహించే మోదీ, బాబు, పవన్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. విజయోత్సవ ర్యాలీలాగా జరిపేలా సన్నాహాలు చేస్తున్నారు.ప్రధాని 8న మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు.ఆర్నెళ్ల పాలనలో సాధించిన విజయాలపై వివరించేందుకు రెడీ అవుతున్నారు కూటమి నేతలు. సభకు లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఆశీల్‌మెట్టలో గల సంపత్ వినాయక్ ఆలయం నుంచి సభా ప్రాంగణం వరకూ ఓపెన్‌టాప్ వాహనంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రోడ్‌షోలో పాల్గొంటారు.ప్రధాని టూర్‌ను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది ఏపీ సర్కార్. ముగ్గురు మంత్రులతో పర్యవేక్షణ కమిటీని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం. జన సమీకరణ బాధ్యతను స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలకు అప్పగించారు. అయితే రోడ్ షోలో ముగ్గురు నేతలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతుండటంతో..కూటమి పార్టీల క్యాడర్‌లో జోష్ కనిపిస్తోంది. అటు బీజేపీ క్యాడర్, లీడర్లు కూడా మోదీ టూర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అటు పవన్ ఫ్యాన్స్ కూడా తమ నేత రాక కోసం వెయిట్ చేస్తున్నారు. కూటమి రథసారధిగా చంద్రబాబు ఇచ్చే స్పీచ్‌పై వైజాగ్ ప్రజల్లోకి ఆసక్తికర చర్చ జరుగుతోంది. అటు ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని.. స్టీల్ ప్లాంట్‌పై ఏదైనా ప్రకటన చేస్తారని భావిస్తున్నారు ప్రజలు. చూడాలి మరి మోదీ టూర్‌ను కూటమి నేతలు రేంజ్‌లో సక్సెస్ చేయబోతున్నారో.

పిన్ టూ పిన్ ప్రోగ్రామ్ ఇదే

ఏపీలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈనెల 8న విశాఖ రానున్నారు. ఏపీ సీఎం గా చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మోడీ హాజరయ్యారు. అటు తరువాత ఏపీకి రావడం ఇదే తొలిసారి. ఏపీలో ప్రధాని పర్యటనకు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారు అయ్యింది. లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు మోదీ. అలాగే నగరంలో రోడ్ షో కూడా ప్లాన్ చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరగనుంది. ఏపీకి సంబంధించి ప్రధాని మోదీ కీలక ప్రకటనలు చేస్తారని అంచనాలు ఉన్నాయి. సాయంత్రం 4:15 గంటలకు విశాఖలోని ఐఎన్ఎస్ డేగాలో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి రాష్ట్ర గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. ఈ సందర్భంగా నేవీ నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిస్తారు. అటు తరువాత అక్కడ నుంచి రోడ్ షో బహిరంగ సభ వేదికకు చేరుకోనున్నారు ప్రధాని మోదీ. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇన్చార్జిగా మంత్రి నారా లోకేష్ వ్యవహరించనున్నారు.నగరంలోని ప్రధాన జంక్షన్ లను కలుపుతూ మోడీ పర్యటన కొనసాగనుంది. తాటి చెట్ల పాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్త ఐలాండ్ మీదుగా.. ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకు.. రోడ్డు షోలో పాల్గొంటారు ప్రధాని మోదీ. ఓపెన్ టాప్ వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ సాగుతారు. త్రీ టౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి చేరుకుంటారు.కాగా ఈ రోడ్డు షోకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఓపెన్ టాప్ వాహనంపై ప్రధాని మోదీ తో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సైతం పాల్గొనే అవకాశం ఉంది. సాయంత్రం 5:30 నుంచి 6:30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలోనే ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. సాయంత్రం 6:30 గంటలకు సభ ముగిసిన తరువాత రోడ్డు మార్గాన ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. కాగా ఇది పూర్తి అధికారిక పర్యటన. రాజకీయ ప్రసంగాలు ఉండవని తెలుస్తోంది.ప్రధాని పర్యటన వేళ ఏపీకి సంబంధించి చాలా రకాల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ సానుకూలత వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతి తో పాటు పోలవరం అంశాల్లో కేంద్రం సాయం ప్రకటించింది. అయితే పెండింగ్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. ముఖ్యంగా విశాఖ స్టీల్ అంశం పెండింగ్లో ఉంది. దీనిపై ప్రధాని మోదీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ప్రధాని పర్యటనపై అంత ఉత్కంఠ కొనసాగుతోంది.

# గ్రామాల్లో పగలు, ప్రతీకార రాజకీయాలు

**కాకినాడ, జనవరి 6, పెన్ పవర్:** రాజకీయాలకు అర్థం మారిపోయింది. ఇప్పుడంతా వ్యక్తిగత స్వార్థం పనిచేస్తోంది. నేతలు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలను మార్చేస్తున్నారు. ఇటువంటి సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ ఆధిపత్యం పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఏపీలో రాజకీయ పగ, ప్రతీకారాలు కొనసాగుతున్నాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రత్యర్థులను దారుణంగా భయపెట్టారు. భయాందోళనకు గురి చేశారు. స్థానిక సంస్థలను సైతం ఏకపక్షంగా కైవసం చేసుకున్నారు. అయితే కాలం ఒకేలా ఉండదు. వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడింది. ప్రతిపక్షాలు కూటమికట్టాయి. ఘనవిజయం సాధించాయి. అయితే వైసీపీకి ఓటమి ఎదురు కావడంతో ఆ పార్టీకి చెందిన నేతలు గుడ్ బై చెబుతున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వైసీపీ హవా నడుస్తోంది. దానికి కారణం స్థానిక సంస్థలు వారి చేతుల్లోనే ఉండడం. సాధారణంగా పెద్ద నేతలు పార్టీలు మారుతుంటారు. వారు వెళ్లిపోయినంత సులువుగా కిందిస్థాయిలో ఉన్న నేతలు మాత్రం.. పార్టీలు మార్చేందుకు ఇష్టపడరు. వారు ఆరు నూరైనా.. నూరు ఆరైనా సొంత పార్టీలోనే కొనసాగేందుకు ఇష్టపడతారు.పెద్ద పెద్ద నాయకులు.. వందల కోట్ల రూపాయలు లబ్ధి పొందిన వారు సైతం రాత్రికి రాత్రే పార్టీ మార్చేస్తున్నారు. కానీ దిగువ స్థాయిలో మాత్రం ఇంకా మొండి పట్టుదల కొనసాగుతోంది. ఈ క్రమంలో పగలు, ప్రతీకార రాజకీయాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని ఉప్పు మిల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఏడు కుటుంబాలను గ్రామ పెద్దలు వెలివేశారు. గ్రామస్తులు వారికి ఎలాంటి సహకారం అందించకూడదని.. వారి శుభకార్యాలకు పిలిచిన వెళ్ళకూడదని ఆదేశాలు ఇచ్చారు. దీంతో వీరంతా గ్రామం వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. వైసీపీ ప్రభావం ఎక్కువగా ఉండే గ్రామం కావడంతో గ్రామ పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. బాధిత కుటుంబాలు కాకినాడ కలెక్టరేట్లో ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందిఈ ఘటనపై కాకినాడ కలెక్టర్ స్పందించారు. క్షేత్రస్థాయిలో అధికారులను గ్రామానికి పంపించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది ఇలా ఉంటే అధికార పార్టీకి మద్దతుగా ఉన్న కుటుంబాలను ఎలా బహిష్కరించారని అంశం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. దీని వెనుక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? తెర వెనుక ఏం జరిగిందనేది ఆరా తీస్తున్నారు అధికారులు. పెద్ద పెద్ద నాయకులే పార్టీ మారిపోతున్న ఈ పరిస్థితుల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వివక్ష, వెలివేసే రుగ్మత కొనసాగుతుండడం విచారకరం.

# సంక్రాంతికి సిద్ధమౌతున్న బరులు



**ఏలూరు, జనవరి 6, పెన్ పవర్:** సంక్రాంతి అంటే ఆంధ్రప్రదేశ్ లో కోడిపందేలు గుర్తుకు వస్తాయి. ఏపీలో సంక్రాంతి అంటే కోడి పందేలు లేకుండా జరగవు. అప్పుడే పందెం కోళ్లు రెడీ అయిపోయాయి. బరులు కూడా సిద్ధమవుతున్నాయి. గ్రామ స్థాయిలో ఉన్న నేతల నుంచి ఎమ్మెల్యేల వరకూ సొంత బరులను ఏర్పాటు చేసుకుని కోడిపందేలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. సంక్రాంతి అంటేనే ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పండగ. మూడు రోజుల పాటు జరిగే ఈ పండగలో అనేక విశిష్టతలున్నప్పటికీ సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. పందె కోళ్లు కాలు దువ్వుతుంటే మీసం మీద మెలేసిన చేయి దించకుండా ఎన్నికల్లో గెలిచినట్లే ఫీలవుతారు చాలా మంది. కోడి పందేలు లేకుండా పండగ లేదు. పండగ అంటేనే కోడి పందేలు అనే రకంగా మారింది. కోడిపందేలకు ఉభయ గోదావరి జిల్లాల ప్రసిద్ధి. ప్రత్యేకంగా ఇందుకోసం బరులను తయారు చేస్తారు. ఎలా ఉంటాయంటే.. ఖరీదైన కార్లు.. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ ఈ కోడిపందేలకు హాజరవుతారు. కేవలం ఏపీ నుంచి మాత్రమే కాదు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో ఉన్న వారితో పాటు విదేశాల్లో ఉన్న తెలుగు వాళ్లు సయితం కోడిపందేలు చూసేందుకు తరలి వస్తారు. కోడిపందేలు చూడకపోతే పండగ సక్రమంగా జరగనట్టేనని భావిస్తారు. అందుకే సంక్రాంతి పండగ వేళ జరుగుతున్న కోడి పందేల కోసం వేల సంఖ్యలో జనం ఎదురు చూస్తుంటారు. కోడి పందేల కోసం ఏడాదంతా కోడి పుంజులను బరిలోకి దింపేందుకు సన్నద్ధం చేస్తుంటారు. వాటికి బలిష్టమైన ఆహారం ఇవ్వడంతో పాటు వివిధ రకాల ఎక్సర్‌సైజులు కూడా చేయిస్తారు. స్విమ్మింగ్ కూడా చేయిస్తారు. పందెం కోళ్లను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా కొందరిని నియమించుకుంటారు. వేల రూపాయలు జీతాలిచ్చి వీరిని అందుకోసమే వినియోగిస్తారు.. ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలలో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. కేవలం డబ్బులే కాదు... గెలిచి వచ్చిన కోడిని ఊరేగింపుగా తీసుకెళ్లి తన ఇంట్లో మనిషిగా చూసుకుంటారు. అలాంటి కోడిపందేల కోసం ఇప్పుడే అంతా సిద్ధమయింది. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తారు. అధికార పార్టీ నేతలు బరులను ఏర్పాటు చేయడంలో ముందుంటారు. పార్టీకి చెందిన అభిమానులు, కార్యకర్తలు ఆ బరుల వద్దకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే ఈ పందేలను చూసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి మంత్రులు కూడా తరలి వస్తుంటారు. కోనసీమ కూడా కోడిపందేలకు ప్రసిద్ధి. ముందుగానే భీమవరం, నరసాపురం, రాజమండ్రి ప్రాంతాల్లో హోటల్ రూమ్ లుకూడా ముందుగానే బుక్ చేసుకుని సంక్రాంతికి వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకుంటున్నారు అనేక మంది. ఫ్లైట్ టిక్కెట్ లు కూడా ముందుగానే బుక్ అవుతున్నాయి.అక్కడ ఏ సౌకర్యాలున్నాయన్న దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రచారం మొదలయింది. ఫుడ్ దగ్గర నుంచి అన్ని రకాలుగా వినోదాలను బరుల దగ్గర సిద్ధం చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లే వారికి సులువుగా సమాచారం లభిస్తుంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు వంటి నగరాల్లో ప్రధాన లాడ్జీలన్నీ ముందుగానే బుక్ అయిపోయాయి. పందెంరాయుళ్లు సంక్రాంతి మూడు రోజులు కోడిపందేలు చూస్తూ కాలక్షపం చేస్తుంటారు. పందేలు కాస్తుంటారు. కొందరు అక్కడ దొరికే పసందైన ఫుడ్ ను తింటారు. మద్యంకూడా అక్కడే అందుబాటులో ఉండటంతో ఇక ముక్కతో పాటు మందు కూడా సేవించి ఫుల్లు ఎంజాయ్ చేస్తారు. పోలీసులు ఎప్పటిలాగానే ఈసారి కూడా కోడిపందేలపై ఆంక్షలున్నాయని చెబుతున్నా బరులు మాత్రం సిద్ధమవుతున్నాయి. ఇక వాటిని చూసి రావడమే మిగిలింది.

# ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడి ఎలా...



**తిరుపతి, జనవరి 6, పెన్ పవర్:** ఎర్రచందనం.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, అరుదైన చెట్టు. శేషాచలం కొండల్లోనే దొరికే గ్రేడ్ 1 ఎర్రచందనం దుంగలు దేశమంతా ఎలా చక్కర్లు కొడుతున్నాయో జస్ట్ గత నెల రోజుల రిపోర్ట్ చూస్తే అర్థమవుతుంది. అయితే ఇదంతా దొరికిన దుంగల సంగతే. మరి ఎవరికీ దొరక్కుండా చేరాల్సిన చోటికి సాఫీగా చేరుతున్న రెడ్ శాండిల్ పరిస్థితి ఏంటి? ఇది లెక్కలకు అందట్లేదు. సిండికేట్ ముఠాలు బయట చేస్తున్న ప్రచారం ఏంటంటే.. రెడ్ శాండిల్ కు గట్టిగా డిమాండ్ ఉన్న చైనా, జపాన్ లో ఆర్థిక పరిస్థితులు బాగోలేవని, అందుకే డిమాండ్ తగ్గిందంటున్నారు. అక్కడి డీలర్లు భారీ రేటు పెట్టి కొనేందుకు ఇష్టం చూపట్లేదంటున్నారు.ఎర్రగా నిగనిగలాడుతూ కనిపించే ఈ రెడ్ శాండిల్ వుడ్ శేషాచలం కొండల్లో వెరీ వెరీ స్పెషల్. పుష్ప సినిమా వచ్చాక ఈ చెట్టు చుట్టూ సీన్ మరింతగా పెరిగింది. అసలు మ్యాటర్ ఏంటంటే.. చైనా, జపాన్ లో ఎర్రచందనానికి డిమాండ్ తగ్గిందన్న ప్రచారం చేస్తూనే.. ఇంకోవైపు అక్రమంగా తరలిస్తూనే ఉన్నారు. అటు ప్రభుత్వ డిపోల్లో నిల్వలు మాత్రం అలాగే పేరుకుపోతున్నాయి. తిరుమల శ్రీనివాసుడి కొండపై నుంచే ఎర్రచందనం స్మగ్లింగ్ ఎలా జరుగుతుందో చూస్తున్నారుగా.. ఇది నిన్నటికి నిన్న జరిగిన ఘటన. పక్కా ఇన్ఫర్మేషన్ తో పట్టుకున్న పరిస్థితి. ఇన్ఫర్మేషన్ రాకపోతే.. నిగనిగలాడుతూ కనిపిస్తున్న ఈ ఎర్రబంగారం బండి కొండ దిగేదే. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో వెళ్లిపోయేదే. పారిపోయేందుకు ప్రయత్నించిన డ్రైవర్ ను చాకచక్యంగా పట్టుకున్నారు. సో ఈ ఘటన చెబుతున్నదేంటంటే.. రెడ్ శాండిల్ స్మగ్లింగ్ నాన్ స్టాప్ గా జరుగుతోందనడానికి జస్ట్ ఎగ్జాంపుల్ మాత్రమే.అడవి అంటేనే తెరిచిన ఖజానా మాదిరి. ఎవరు ఎటు నుంచైనా రావొచ్చు.. ఎవరు ఎటు నుంచైనా వెళ్లొచ్చు. ఏదైనా తేవొచ్చు.. ఏదైనా కొల్లగొట్టొచ్చు. అయితే ఈ సీన్ లో మాత్రం ఏకంగా తిరుమల శ్రీనివాసుడి కొండ నుంచే ఎర్రచందనం దింపుతున్నారంటే సిండికేట్ స్కెచ్ మామూలుగా లేదుగా. ఇక్కడి నుంచే ఇలా ఉంటే.. శేషాచలం కొండల చుట్టూ పరిస్థితి ఏమిటి? చెక్ పోస్టులకు చెక్ పెడుతూ ఎర్రచందనం దొంగల ముఠా ఎలా దుంగల్ని కొండలు దాటిస్తుందో అర్థం చేసుకోవచ్చు.డిమాండ్ లేనప్పుడు స్మగ్లింగ్ ఎందుకు జరుగుతోంది? ఎందుకు రిస్క్ తీసుకుని తరలించుకెళ్తున్నారు? ఎక్కడ దాస్తున్నారు? ఏం చేస్తున్నారు? డిమాండ్ పెరిగినప్పుడు బయటకు తీసేందుకు నిల్వ చేసుకుంటున్నారా? ఇవన్నీ ఇప్పుడు డీకోడ్ చేయాల్సిన అంశాలు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక రెడ్ శాండిల్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతోంది. రెడ్‌శాండల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ మళ్లీ యాక్టివేట్ అయింది. పక్కాగా తిరుగుతూ కూపీ లాగుతున్నారు.అఫీషియల్ గా వేలంలో రెడ్ శాండిల్ వుడ్ కొని సప్లై చేస్తే సవాలక్ష ట్యాక్సులు, పర్మిషన్లు తీసుకోవాలి. ఇందులో లాస్ ఉంటుంది. రెడ్ శాండిల్ డీలర్ అని నలుగురికీ తెలుస్తుంది. మున్ముందు స్మగ్లింగ్ కు ఛాన్స్ ఉండదు. అదే గుట్టుచప్పుడు కాకుండా అమ్మేస్తే డబ్బంతా కింగ్ పిన్ లకే చేరుతుంది. ఇదే ఫార్ములాను సిండికేట్ నమ్ముకుందా అంటే అవునన్న సమాధానమే వస్తోంది. ఎక్కడ అమ్మాలో అక్కడే అమ్ముకుంటున్నారన్న డౌట్లు పెరుగుతున్నాయి. రెడ్ శాండిల్ ముఖ్యంగా ఔషధాల్లో, సౌందర్య ఉత్పత్తుల్లో, డెకొరేషన్ పర్పస్, ఫర్నీచర్, గిఫ్ట్స్ తయారీలో వాడుతారు. చైనా, జపాన్, థాయ్ లాండ్, మలేషియా, దుబాయ్ వంటి చోట్ల లగ్జరీతో పాటు ఎర్రచందనం ఓ అవసరం కూడా. అందుకే అంత డిమాండ్.నిజానికి ఎర్రచందనం ఎక్కువ రోజులు నిల్వ చేయడానికి ఉండదు. క్వాలిటీ తగ్గుతుంటుంది. అందుకనే ముఠాలు తొందరపడుతున్నట్లుగా డౌట్లు పెరుగుతున్నాయి. నిజానికి గత ఐదేళ్లు ఎర్రచందనం స్మగ్లింగ్ అడ్డుకోవడానికి ఏర్పాటైన వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్న వాదన వినిపిస్తోంది. రెడ్‌శాండల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ కు ఇప్పుడిప్పుడే మళ్లీ ఫుల్ రైట్స్ ఇస్తున్నారు. గతంలో అటవీశాఖ ఫాలో అయిన వ్యూహాలు, ఏర్పాటు చేసిన వ్యవస్థలన్నీ పక్కకు పోయాయి. సీసీ కెమెరాల సిస్టమ్ కూడా పక్కన పెట్టేశారు. ఫారెస్ట్ చెక్ పోస్టుల దగ్గర సీసీ కెమెరాలు మాయమయ్యాయి. తనిఖీ కేంద్రాల్లో వాహనాల స్కానర్ల జాడ లేకుండా పోయింది. అడవుల చుట్టూ తవ్విన కందకాలు కూడా ఖతమయ్యాయి. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన వాచ్ టవర్ల అడ్రస్ లేకుండా పోయాయి. బేస్ క్యాంపుల్ని మూసేశారు. సో ఇప్పుడు వీటిని మళ్లీ యాక్టివేట్ చేసే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదట ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డుకట్ట వేసేలా ప్రయత్నాల్ని ముమ్మరం చేసిందిఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల పరిధిలో శేషాచలం కొండలు దాదాపు 5.5 లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్నాయి. శేషాచలం, వెలుగొండల్లో మాత్రమే ఎర్రచందనం ఎక్కువగా పెరుగుతుంది. అందులోనూ శేషాచలం కొండల్లో పెరిగే ఎర్రచందనానికే ఎక్కువ రంగు, పవర్ ఉండడంతో ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. అందుకే రకరకాల రూపాల్లో స్మగ్లింగ్ జరుగుతుంటుంది. ఇది 7 దశల్లో జరుగుతుంది. ఫస్ట్ ఉడ్ కట్టర్, తర్వాత మేస్త్రీ, ఆ తర్వాత పైలట్, నెక్ట్ ట్రాన్స్‌పోర్టర్, గోడౌన్ కీపర్, ఎక్స్ పోర్టర్, చివరగా ఇంటర్నేషనల్ స్మగ్లర్స్ ఇలా దశల వారీగా రెడ్ శాండిల్ వుడ్ తరలుతుంది. ఇదంతా చాలా సీక్రెట్ గా నడుస్తుంటుంది. ఎవరికీ ఎవరితోనూ సంబంధాలు ఉండవు. ఒకరికొకరు తెలియరు. అలా డీల్ చేస్తారు. పైగా పోలీసులు, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బందిని కన్ఫ్యూజ్ చేసేందుకు కొంత ఎర్రచందనం దొరికేలా చూసుకుంటారు. వారిని అక్కడే ఆగిపోయేలా చేస్తారు. ఫైనల్ గా ఏపీ బార్డర్ దాటిస్తారు.ప్రభుత్వ గోడౌన్లలో ఎర్రచందనం దుంగలు మూలుగుతున్నాయి. ప్రస్తుతం 7 వేల టన్నుల సరుకు రెడీగా ఉంది. పట్టుబడ్డ ఎర్ర చందనాన్ని వేలం ద్వారా అమ్మి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు వరంగా మార్చాలని ప్రభుత్వం భావించింది. 2014 నుంచి ఆ దిశగా ప్రయత్నాలు చేసింది. 2018 సెప్టెంబరులో అత్యధికంగా 5 వేల టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించి భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంది. 2020లో మాత్రం 300 టన్నులు, ఆ తర్వాత మూడేళ్లలో 450 టన్నులు మాత్రమే అధికారికంగా అమ్మారు. ఓవైపు ప్రభుత్వ డిపోల్లో ఉన్న సరుకు ఉన్నట్లుగానే ఉంటే స్మగ్లర్లు మాత్రం కోట్లు గడిస్తున్నారు. ఈ లాజిక్ ఎక్కడ మిస్ అవుతోందో ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం తమిళనాడు, కటికెనహల్లి స్మగర్లు మాత్రమే ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నారంటున్నారు. ఎపిలోని టాప్ టెన్ స్మగ్లర్లు దందాకు దూరమయ్యారన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ తమ దగ్గర 7 వేల టన్నులు స్టాకుంది.. టన్ను 50 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ ఎవరూ ముందుకు రావడంలేదని అంటోంది. ప్రతి ఏటా 2 వేల టన్నులకు పైగా ఎర్రచందనం చెన్నై, ముంబై, కోల్ కతా, ట్యూటికోరన్ రేవుల మీదుగా నేపాల్, టిబెట్ లకు, అక్కడి నుంచి చైనా ఇతర దేశాలకు రవాణా అవుతోంది. ఉపాధి లేక ఖాళీగా ఉన్న వారిని కూలీలుగా నియమించుకుని ఎర్రచందనం అక్రమ రవాణాను ఒక వ్యాపారంగా నిర్వహించడం మొదలు పెట్టి వేల కోట్లు సంపాదించారు. లారీ క్లీనర్లుగా జీవితం ప్రారంభించిన వారు స్మగ్లర్లుగా మారి వందల కోట్లు సంపాదించారు. ఇక తమిళనాడులో అయితే స్మగ్లర్లు దుబాయి కేంద్రంగా పనిచేస్తారంటారు. గత పదేళ్లలో లక్ష కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందన్న లెక్కలున్నాయి.2014 నుంచి 19 మధ్యం కాలంలో ఎర్రచందనం అక్రమ రవాణాపై నాటి టీడీపీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. 20మంది ఎన్ కౌంటర్ కూడా అయ్యారు. క్షేత్ర స్థాయి నుంచి కింగ్ పిన్ ల వరకు ఆరా తీసింది. టాప్ టెన్ స్మగర్ల లిస్టు తయారు చేసింది. వారి అస్తుల వివరాలను ఈడీ వరకు తీసుకెళ్లింది. దేశ విదేశాలలో ఉన్న స్మగర్ల లిస్టునుబయటపెట్టింది.

అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించింది. మరో వైపు తమిళ కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చింది. దేశంలో ఎర్రచందనం ఎక్కడ పట్టుబడ్డా అది ఏపీకే వచ్చేలా చర్యలు చేపట్టింది. పొలిటికల్ గా ఎవరు ఈ దందాకు సపోర్ట్ ఇస్తున్నారో గుర్తించారు. కానీ గత ఐదేళ్లలో మాత్రం సీన్ మొత్తం రివర్స్ గా మారింది. అందుకే ఎర్రచందనం స్మగ్లింగ్ మళ్లీ పెరిగింది.తాజాగా ఎపి స్మగర్ల కంటే తమిళ స్మగర్లతో పాటు పీలేరు, రాయచోటి ప్రాంతానికి వారే ఎక్కువగా అక్రమ దందాలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎర్రచందనం వేలంలో చైనాకు చెందిన 10-15 మంది వ్యాపారులు పాల్గొంటుంటారు. అటవీశాఖ టన్ను ధర 70 లక్షలుగా నిర్ణయించింది. కానీ ఎక్కువ మంది 50 లక్షలకు మించి బిడ్లు వేయలేదు. టెండర్ రేటుకు బిడ్లు వేసిన ఒకరిద్దరు వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకు కూడా 30 టన్నులు మించలేదు. 2022లో 500 టన్నులు వేలం వేయగా.. ఇంకా 4,900 టన్నులు మిగిలి ఉంది. అందులో 2023లో లాట్‌ల వారీగా 400-500 టన్నుల చొప్పున రెండు సార్లు ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచారు. కానీ టెండర్ రేటు కన్నా తక్కువ కోట్ చేస్తూ బిడ్లు వచ్చాయి. అత్యధికంగా 2016-19 మధ్య టన్ను ధర 70-75 లక్షలు పెట్టి వేలంలో వ్యాపారులు కొనుక్కున్నారు.చైనా, జపాన్, మలేషియా, సింగపూర్, అరబ్ దేశాల్లో లగ్జరీ వస్తువులు కొనడం తగ్గిందంటున్నారు. ఆయా దేశాల్లో విలాసవంతమైన భవన నిర్మాణాలు, ఖరీదైన ఫర్నిచర్ వినియోగం తగ్గడంతో ఎర్రచందనానికి డిమాండ్ తగ్గిందంటున్నారు. కాస్త ధర తగ్గించి అమ్మాలని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఏపీలో కొనుగోలు చేసే ఎర్రచందనాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అన్ని అనుమతులు తీసుకుని, తిరుపతి గోడౌన్ నుంచి విశాఖ పోర్టుకు తరలించి, అక్కడి నుంచి షిప్‌లో చైనాకు తరలిస్తుంటారు. దీనికి రవాణా ఖర్చులు కూడా పెరగడంతో డిమాండ్ లేనప్పుడు ఎక్కువ ధరకు కొనుగోలు చేయడం ఎందుకని వ్యాపారులు వెనుకాడుతున్నట్లు తెలిసింది. దీంతో అటవీశాఖ సెంట్రల్ స్టోర్స్ లో సూమారు 7వేల టన్నులకు పైగా ఎర్ర చందనం దుంగలు నిల్వలున్నాయి.ఇక్కడి ఎర్రచందనం కొనేకంటే తమ దగ్గరే పెంచుకుంటే ఖర్చులు చాలా కలిసి వస్తాయి కదా అని చైనా, జపాన్ వంటి దేశాల్లో వ్యాపారులు అనుకున్నారు. ఇక్కడి నుంచి మొక్కలు తీసుకెళ్లి పెంచే యత్నం చేశారు. కానీ వర్కవుట్ కాలేదు. అంతే కాదు మొక్కలు చాలా లేట్ అవుతున్నాయని టిష్యూ కల్చర్ ద్వారా వీటిని పెంచడానికి ప్రయత్నించారు. అదీ కుదరలేదు. పైగా ఇలా పెంచిన మొక్కల్లో ఔషధ గుణాలు తక్కువగా కనిపించాయి. ఎర్రచందనంలో ఎరుపు లేకుండా పోయింది. కర్ర కూడా బలహీనంగా ఉండడంతో వర్కవుట్ కాలేదు. అదే శేషాచలం కొండల్లో యురేనియం, ఐరన్, గ్రాఫైట్, కాల్షియం లాంటివి వివిధ నిష్పత్తుల్లో ఉన్నాయి. ఈ మొక్కకి ఈ కాంబినేషన్ అనుకూలమైంది. అందుకే శేషాచలం కొండల్లో ఈ చెట్లు బాగా పెరుగుతున్నాయి. మంచి చేవతో ఉంటాయి. సో ప్రస్తుతం ఇంటర్నేషనల్ గా జరుగుతున్న స్మగ్లింగ్, దొరుకుతున్న దుంగలు చూస్తుంటే.. ఎర్రచందనానికి డిమాండ్ తగ్గలేదు కానీ, ప్రభుత్వ డిపోల్లో ఉన్న వాటికే డిమాండ్ తగ్గిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.చైనా, జపాన్‌లో వంటింట్లో వాడే పాత్రలు, గిన్నెలు కూడా ఎర్రచందనంతో చేసినవి వాడుతుంటారు. సంగీత వాయిద్యాలు తయారు చేసి పెళ్లిళ్ల లో బహుమతిగా ఇస్తుంటారు. కాస్మెటిక్స్, ఫేస్ క్రీమ్స్ లాంటి వాటిలో వీటిని వాడుతారు. అల్సర్ ను తగ్గించే గుణం, కిడ్నీ సమస్యలు, రక్తాన్నిశుద్ధి చేయడం వంటి లక్షణాలు ఎర్ర చందనంలో ఉంటాయంటున్నారు. రెడ్ శ్యాండిల్ తో చేసిన ఫర్నిచర్, నేమ్ ప్లేట్స్ గా పెట్టుకుంటే మంచి జరుగుతుందని నమ్ముతుంటారు. అందుకే ఇంత డిమాండ్ ఉంటుంది. కింగ్ పిన్ ల స్కెచ్ ల మధ్య.. ప్రభుత్వ గోడౌన్ లో ఉన్న సరుకు ఎక్కువ రేటుకు అమ్ముడుపోతుందా.. లేదా అన్నది కీలకంగా మారింది.

# ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది.. గౌతీ వచ్చిన తర్వాతే గేమ్ చేంజ్ అయింది: హర్భజన్ సింగ్

**గత ఆరు నెలల్లో టీమిండియా ఘోర వైఫల్యంపై మాజీ స్పిన్నర్ ఆవేదన**

**భారత్ 'సూపర్ స్టార్' సంస్కృతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య**

**ఆటగాళ్ల ఖ్యాతి ఆధారంగా కాకుండా.. వారి ప్రదర్శన ఆధారంగా జట్టులో ఉండాలన్న భజ్జీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి భారత జట్టు కీలక సిరీస్‌లలో పరాభవం ఎదుర్కొంది. మొదట శ్రీలంకతో వన్డే సిరీస్ ఓటమి పాలైంది. ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయింది. ఇప్పుడు బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో 1–3తో సిరీస్ కోల్పోయింది. అటు భారత జట్టులోని సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో సహా పలువురు కీలక ఆటగాళ్లు తమ అత్యుత్తమ ఆటను ఆడటంలో విఫలమయ్యారు. రాహుల్ ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది... ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత ఏమైందంటూ భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు. "రాహుల్ ద్రవిడ్ ఉన్నంత వరకు అంతా బాగానే ఉంది. భారత్ ప్రపంచకప్ గెలిచింది. అయితే అకస్మాత్తుగా ఏం జరిగింది? గత ఆరు నెలల్లో మనం శ్రీలంక చేతిలో ఓడిపోయాం. న్యూజిలాండ్‌తో సిరీస్ వైట్‌వాష్ అయింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలో 3–1 తేడాతో సిరీస్ ఓటమి. అంతా పడిపోయినట్లు కనిపిస్తోంది" అని హర్భజన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ అన్నాడు."ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు అతిపెద్ద ప్రతికూలత సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ప్రదర్శన. వారు జట్టు నుంచి నిష్క్రమించాలనే పిలుపులు తీవ్రమవుతున్నందున, భారత్ 'సూపర్ స్టార్' సంస్కృతికి ముగింపు పలకాల్సిన అవసరం ఉంది" అని హర్భజన్ వ్యాఖ్యానించాడు."ప్రతి ఆటగాడికి ఖ్యాతి ఉంటుంది. ఇలాగే చూసుకుంటూ పోతే కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే... ఇలా టీమిండియాకు చాలా మంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. బీసీసీఐ, సెలెక్టర్లు పట్టు సాధించాలి. సూపర్ స్టార్ వైఖరిని భారత్ వదిలివేయాలి" అని అతను చెప్పాడు. ఎంతో నైపుణ్యం కలిగిన అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్ వంటి రంజీ ఆటగాళ్లను ఆస్ట్రేలియాలో తమను తాము పరీక్షించుకునే అవకాశం ఇవ్వకపోవడం పట్ల కూడా మాజీ స్పిన్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. "అభిమన్యు ఈశ్వరన్‌ను టూర్‌కు తీసుకెళ్లారు. కానీ అతను ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతనికి అవకాశం ఇస్తే అతను భారత జట్టుకు కీలక ఆటగాడు అవుతాడు. సర్ఫరాజ్‌దీ అదే పరిస్థితి. మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు జట్టులో ఉండాలి. కేవలం ఖ్యాతి ఉన్న ఆటగాళ్లను ఎంపిక చేయకూడదు" అని హర్భజన్ పేర్కొన్నాడు.రోహిత్, కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడానికి సిద్ధంగా లేకపోయినా, సెలెక్టర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హర్భజన్ తెలిపాడు. "బంతి ఇప్పుడు సెలెక్టర్ల కోర్టులో ఉంది. వారు నిర్ణయించుకోవాలి" అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

# ధోనీ ఉన్నాడంటే జట్టులో నమ్మకం పెరుగుతుంది: పంత్

**అతడే నాకు మార్గదర్శి... ఆయనతో పోల్చుకోనని వెల్లడి**

**క్రికెటర్ గా ధోనీ నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెప్పిన పంత్**

**భారత క్రికెట్ చరిత్రలో ధోనీ చిరస్థాయిగా నిలిచిపోతాడని ప్రశంసలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు మాజీ సారథి ఎంఎస్ ధోనీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడని క్రికెటర్ రిషభ్ పంత్ పేర్కొన్నాడు. ధోనీ ఉంటే జట్టులో ధైర్యం, నమ్మకం పెరుగుతాయని అన్నాడు. ఆయన స్థానాన్ని భర్తీ చేయడం చాలా కష్టమని, ధోనీ తనకు మార్గదర్శి అని చెప్పుకొచ్చాడు. క్రికెటర్ గా, వ్యక్తిగతంగా ధోనీ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పంత్ చెప్పాడు.ధోనీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారని, భారత జట్టులోనూ ఆయనకు తనలాంటి అభిమానులు ఉన్నారని వివరించాడు. దేశానికి ఆయన ఓ హీరో అని ప్రశంసలు కురిపించాడు. వికెట్ కీపర్ గా, ఆటగాడిగా ఓర్పు అత్యంత కీలకమని ధోనీ తనకు సలహా ఇచ్చారని చెప్పాడు. మైదానంలో ధోనీ సలహాను ఆచరిస్తూ, వంద శాతం ప్రదర్శన ఇచ్చేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని పంత్ వివరించాడు. ధోనీ రికార్డులతో నన్ను నేను పోల్చుకోనని, ఇప్పట్లో ఆ రికార్డులను అధిగమించడం సాధ్యం కాదని పంత్ వివరించాడు.

**గణాంకాలలో ఎవరు ఎలా..**

ధోనీ.. టెస్టుల్లో 90 మ్యాచ్‌లు ఆడి 256 క్యాచ్‌లు, 38 స్టంపింగ్స్ చేశాడు. వన్డేల్లో 350 మ్యాచ్ లలో 321 క్యాచ్‌లు, 123 స్టంపౌట్‌లు, 98 టీ20లలో 57 క్యాచ్‌లు, 34 స్టంపింగ్స్ చేశాడు.

రిషభ్ పంత్.. 43 టెస్టుల్లో 149 క్యాచ్‌లు, 15 స్టంపింగ్స్. 31 వన్డేల్లో 27 క్యాచ్‌లు, ఒక స్టంపౌట్. 76 టీ20ల్లో 38 క్యాచ్‌లు, 11 స్టంపింగ్స్ చేశాడు.

# గాయంపై ఇంకా రాని స్పష్టత... ఇంగ్లండ్ సిరీస్‌కు బుమ్రా దూరం..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వెన్నునొప్పితో బాధపడుతున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని, ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే వైట్–బాల్ సిరీస్‌లో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉందని సమాచారం. జనవరి 22 నుంచి భారత్ ఐదు టీ20లు, మూడు వన్డేల్లో ఇంగ్లండ్‌తో తలపడనుంది.ఇక తాజాగా ముగిసిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) సిరీస్‌లో బుమ్రా అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌ను భారత్ కోల్పోయినప్పటికీ ఈ స్టార్ పేసర్ 32 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఇక 30 ఏళ్ల బుమ్రా ఈ సిరీస్‌లో మొత్తం 150 ఓవర్లకు పైగా బౌలింగ్ చేయడం విశేషం.

కాగా, బుమ్రా వెన్నునొప్పి గాయం తీవ్రతపై ఇంకా స్పష్టత రాలేదు. దాంతో గ్రేడ్ ఇంకా నిర్ధారించలేదు. బుమ్రా గాయం గ్రేడ్ 1 కేటగిరీలో ఉంటే, రిటర్న్ టు ప్లే (ఆర్‌టీపీ)కి ముందు కనీసం రెండు నుంచి మూడు వారాల విశ్రాంతి అవసరం అవుతుంది. అలాగే గ్రేడ్ 2 గాయం విషయంలో రికవరీకి ఆరు వారాల వరకు సమయం పడుతుంది. కానీ, గ్రేడ్ 3 గాయం విషయంలో మాత్రం కనీసం మూడు నెలల విశ్రాంతి, పునరావాస కార్యక్రమాలు అవసరమవుతాయి. గాయం కాకపోయి ఉన్నా, బుమ్రా స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే టీ20 ద్వైపాక్షిక సిరీస్ కు దూరంగా ఉండేవాడు. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ దృష్ట్యా అతను కచ్చితంగా ఇంగ్లండ్‌తో 50 ఓవర్ల ఫార్మాట్‌లో మూడు వన్డేలు ఆడేవాడు. అయితే, ఇప్పుడు గాయం కారణంగా ఇందులో (వన్డే సిరీస్) ఆడడం అనుమానంగా మారింది. బుమ్రా ఒకవేళ గాయం నుంచి కోలుకుంటే తన ఫిట్‌నెస్‌ని చెక్ చేసుకోవడానికి ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లోని తన హోమ్‌గ్రౌండ్‌లో ఇంగ్లండ్ తో జరిగే వన్డేలో బరిలోకి దిగుతాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇక భారత్ తమ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభించనుంది.

# ఛాన్సులివ్వరని పెళ్లి ని వాయిదా వేస్తోన్న బ్యూటీ!?

ప్రస్తుతం ఇండస్ట్రీలో పెళ్లైన భామలకున్న గిరాకీ గురించి తెలిసిందే. పెళ్లి, ప్రసవంతో సంబంధం లేకుండా హీరోయిన్లు అవకాశాలు అందుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే పెళ్లైనే భామలకు ఇచ్చిన ప్రాధాన్యత పెళ్లికాని భామలకు ఇవ్వడం లేదు. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ మూడు ముళ్లు వేయించుకున్న భామలదే అగ్రస్థానం. అయితే ఐశ్వర్యా రాజేష్ మాత్రం పెళ్లి చేసుకుంటే సినిమా అవకాశాలు రావు అనే వాదన తీసుకొచ్చింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమ్మడిని పెళ్లి చేసుకోవచ్చు కదా? అని ప్రశ్నిస్తే! పెళ్లి చేసుకోకపోతే నాలుగు సినిమా అవకాశాలు వస్తాయి అంటుంది ఐశ్వర్య. దీనికి యాంకర్ నాలుగు కాదు నలభై చేయ్. పెళ్లి చేసుకుని సినిమాలు చేయ్ అంది. సినిమాల్లోకి వచ్చిన భర్త పంపిచకపోతే ఎలా అంటే నువ్వు ఇల్లు చూసుకో..నేను సంపాదిస్తానని చెప్పు అంటుంది. అయితే అలాంటి పిల్లగాడు దొరికితే తప్పకుండా చేసుకుంటానని ఐశ్వర్య బధులిస్తుంది.తెలుగు పిల్లగాడైనా పర్వాలేదు..తమిళ పిల్లగాడైనా పర్వాలే! మంచి పిల్లగాడు మాత్రమే కావాలంది. ప్రస్తుతం ఐశ్వర్యా రాజేష్ %–%సంక్రాంతికి వస్తున్నాం%–% సినిమాలో వెంకటేష్ కి భార్య పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఆమె కెరీర్ లో ఇదే పెద్ద అవకాశం. గతంలోనూ కొన్ని తెలుగు సినిమాలు చేసింది. కానీ అగ్ర హీరోతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఇదే తొలిసారి. ఈసినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది.సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అయితే ఐశ్వర్యా రాజేష్ తెలుగు నటి అయినా తమిళనాడులో స్థిరపడింది. కెరీర్ లో ఎక్కువగా కోలీవుడ్ సినిమాలే చేసింది .అక్కడ అమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. మరి సంక్రాంతి రిలీజ్ తర్వాత ఎలా ఫామ్ లోకి వస్తుందో చూడాలి.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com